# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శుక్రవారం 21 మార్చి 2025

DIGITAL EDITION


## దుర్యోధనుడిగా అదరగొట్టిన రఘురామకృష్ణరాజు



ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో గురువారం ఈ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కూటమి ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.ఈ సాంస్కృతిక కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు తమలోని నటనను బయటకు తీశారు.పల్నాటి బాలచంద్రుడి ఏకాపాత్రాభినయంతో ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అదరగొట్టారు.స్టేజ్‌పై రొమ్ము గుద్దుకుంటూ చెప్పిన పల్నాటి సీమ డైలాగులు అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి. పల్నాటి బాలచంద్రుడి వేషంలో మంత్రి కందుల దుర్గేశ్‌ను చూసిన పవన్ కల్యాణ్ ఒక్కసారిగా అరుపులు, కేకలతో సందడి చేశారు.ఎమ్మెల్యే విజయ్ కుమార్ డ్రామా అందర్నీ ఆకట్టుకుంది.విజయ్ కుమార్ చేసిన స్కిట్‌కు చంద్రబాబుతో పాటు పవన్ పగలబడి నవ్వారు.ఇక దుర్యోధనుడు వేషధారణలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అదరగొట్టారు. 'ఏమంటివి..ఏమంటివి?' అంటూ దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. ఆయన డైలాగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా సభ్యులంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు

## వాళ్లకు టీటీడీ ఉంటే.. మనకు వైటీడీ!



ప్రజా గొంతుక డెస్క్ శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులు జారీ చేసే సిఫార్సు లేఖలకు ప్రాధాన్యత లభించకపోవడం గత కొంత కాలంగా వివాదంగా మారిన విషయం తెలిసిందే.నేపథ్యంలో తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో 'కొలువుల పండగ' కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ పోస్టులకు ఎంపికైన 922 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమల దేవస్థానం దర్శనం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల దేవస్థానం దర్శనం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టీడీపీ అధికారులను తెలంగాణ ప్రజాప్రతినిధులు ప్రతీసారి అడుక్కోవడం ఏంటని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి.వాళ్ల(ఏపీకి)కు టీటీడీ ఉంటే మనకు వైటీడీ(యాదగిరిగుట్ట దేవస్థానం) లేదా? ప్రతీసారీ బతిమాలుకోవడం ఎందుకు? భద్రాచలంలో రాముడు లేడా? మనకు శివుడి ఆలయాలు ఏమైనా తక్కువ ఉన్నాయా? అంటూ రేవంత్ ప్రశ్నించారు. టీటీడీ వెళ్లి బతిమాలుకునే బదులు తెలంగాణలో ఉన్న ఈ ఆలయాలకు వెళ్లొచ్చిన రేవంత్ రెడ్డి సూచించారు.ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమలలో సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని చాలా కాలంగా తెలంగాణ నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు ఇచ్చినప్పటికీ టీటీడీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి నేతల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## బెట్టింగ్ యాప్స్ పై ప్రకాష్ రాజ్ స్పందన..

ప్రజా గొంతుక డెస్క్ నటుడు ప్రకాష్ రాజ్ సైతం ఈ కేసుపై ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఓ వీడియో రిలీజ్ చేశారు.ప్రస్తుతం ఆన్ లైన్ గేమింగ్ యాప్స్ కేసుల గురించి.. తాను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతుందని.. అందరినీ ప్రశ్నించే తాను ఇప్పుడు సమాధానం చెప్పాలని అన్నారు. అలాంటి ప్రకటన ఎలా చేస్తారని అందరూ నన్ను ప్రశ్నిస్తున్నారు. 2016లో ఆ యాడ్ నా దగ్గరకు వచ్చింది. నేను చేసిన మాట నిజం. అది తప్పని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నాను. 2017లో నా అగ్రిమెంట్ పొడిగిస్తానని వాళ్లు అడిగితే ఆ యాడ్ తెలియక చేశాను. అప్పటికే ఏడాది అగ్రిమెంట్ అయిపోయింది కాబట్టి.. వెంటనే దాన్ని ఆపమని చెప్పలేకపోయాను.. ఆ యాడ్ ప్రసారం చేయొద్దు.. నేను నటించను అని చెప్పాను. తర్వాత ఎలాంటి గేమింగ్ యాప్స్ ప్రచారం చేయలేదు. ఆ కంపెనీ ఇంకో కంపెనీకి 2021వో అమ్మేస్తే.. వాళ్లు సోషల్ మీడియాలో నా ప్రకటన ఉపయోంగించారు. నేను లీగల్ నోటీసులు పంపించాను అంటూ చెప్పుకొచ్చారు.



## పాదయాత్ర: చరిత్ర కాదు.భవిష్యత్తే..!

ప్రజా గొంతుక డెస్క్ అధికారమే లక్ష్యంగా నా పాదయాత్ర కొనసాగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేట పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు.వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నట్టు తెలిపారు. ఇవాళ మనకు ఉద్యమం కొత్త కాదు. అధికారం కొత్త కాదు. ప్రతిపక్ష పాత్ర కొత్త కాదు. ఇవాళ అధికారం కావాలని కోరుకోవడం మన కోసం కాదు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం.ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీఆర్ఎస్ పుట్టుక చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ ఒక వికృతమైన సీఎంను చూస్తున్నారు. చిన్న వయసులో ముఖ్యమంత్రి అయిండు. అదృష్టం బాగుంది.. పర్సనాలిటీ పెంచుకుంటడు అనుకున్న రేవంత్ రెడ్డి. 54 ఏండ్లకే జాక్ పాట్ తగిలింది.



## తెలంగాణలో వడగండ్ల వాన వచ్చే అవకాశం

ప్రజా గొంతుక డెస్క్ గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా.. రేపు, ఎల్లుండి మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్లు హైదరాబాద్ తావరణ కేంద్రం తెలిపింది.ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురనున్నాయని.. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు.



# ఉగాదికి పేదలకు సన్న బియ్యం

## లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం

మేడిపల్లి మండలం 20 మార్చి 2025హైదరాబాద్: (ప్రజా గొంతుక



ప్రతినిధిబీశ్రీనివాస్)పేదలకు రేషన్‌కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది పండగ రోజు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా అన్ని రేషన్‌షాపుల్లో దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం ఇచ్చేందుకు పౌరసరఫరాలశాఖ ఏర్పాట్లు చేస్తోంది. రేషన్‌కార్డుల్లో లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఒక్కొక్కరికీ 6 కిలోల సన్నబియ్యం ఇవ్వనున్నారు. గోదాముల్లో సిద్ధంగా 8 లక్షల టన్నులు! వానాకాలం సీజన్ నుంచి సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తోంది. ఇలా వచ్చిన వడ్లను రైస్‌మిల్లుల్లో మరాడించగా 8 లక్షల టన్నుల సన్నబియ్యం వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాల సమాచారం. ఇవి జిల్లాల్లోని గోదాముల్లో ఉన్నాయి. అక్కణ్నుంచి మండల స్థాయి స్టాక్ పాయింట్లకు.. తర్వాత రేషన్ దుకాణాలకు బియ్యం చేరనున్నాయి. మిల్లుల్లో మరాడిస్తున్న వడ్లతో వచ్చే సన్నబియ్యం మరో 4 నెలలకు సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 91,19,268 రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో లబ్ధిదారులు 2,82,77,859 మంది ఉన్నారు.

# తిరందాసు గోపిఆశయ సాధనకోసం పనిచేయాలి

## ఎండి పాషా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

కార్మికుల హక్కులకై ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి చిన్నతనం నుండే ఉద్యమ బాట పట్టి చౌటుప్పల్ సిపిఎం పార్టీ కార్యదర్శిగా పనిచేసే అనేక ఉద్యమాలు నడిపినటువంటి వ్యక్తి తిరందాసు గోపి 8వ వర్ధంతి సందర్భంగా కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సమసమాజ స్థాపన లక్ష్యంగా ప్రజా సమస్యలే తన ఎజెండాగా అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి తిరందాసు గోపి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం చౌటుప్పల్ సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు గోశిక కరుణాకర్ నాయకులు బండారు నరసింహ బత్తుల దాసు బొడ్డు అంజిరెడ్డి బోయ యాదయ్య భావనలపల్లి స్వామి బాతరాజు దశరథ తూర్పునూరు మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.






# ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం కొత్తపల్లి గ్రామనికి చెందిన యస్.మమత తండ్రి యస్. రాజు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 50,000 రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు హారం వితరణ,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక ):







గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆదిశిల క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గద్వాల కు చెందిన బాణాల విజయసారథి దంపతులు 5 గ్రాముల బంగారు హారం బహూకరించారు. గురువారం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేయగా పూజలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి జరిగే స్వామివారి కల్యాణానికి కూడా హారం అలంకరించాలని భక్తులు కోరారు. అనంతరం బాణాల విజయసారథి దంపతులను స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకం అందజేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.



# ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్

## రూమ్ వద్ద భద్రత పటిష్టంగాఉండాలని...

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులకు మునిసిపల్ అధికారులతో కలిసి ప్రారంభించిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ

## పనిచేసే నాయకుడు ఉండడం మా అదృష్టం కాలనీవాసి శ్రీలం మాణిక్ ప్రభు

ప్రజా గొంతుక/, రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులోని బృందావన్ టౌన్షిప్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, యువ నాయకులు తోకల మురళీకృష్ణ ప్రముఖంగా పాల్గొన్నారు. తోకల మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 8వ వార్డులో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను 95 శాతం పూర్తి చేయడం జరిగినట్లు తెలిపారు. అతను ఈ పనులలో సహకరించిన ఎనిమిదో వార్డు ప్రజలు, ఓటర్లు, బృందావన్ టౌన్షిప్ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



కాలనీవాసి శీలం మాణిక్ ప్రభు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పనిచేసే నాయకులు దొరకడం చాలా అదృష్టం. వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తాము" అని తెలియజేశారు. ఈ పనులు ప్రాంత అభివృద్ధికి ప్రజల సౌకర్యాలకు దోహదపడుతుందని కాలనీవాసులు,అభిప్రాయపడ్డారు. ఈ పనులు ప్రారంభించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి ప్రజల సౌకర్యాలకు మరింత మెరుగుదలలు సాధ్యమవుతాయని ఆశించవచ్చు.





# టీజీ పీఎస్సీ విడుదలచేసిన డబ్ల్యూహెచ్ఓ

## ఫలితాల్లో... ఉద్యోగం సంపాదించిన...

### అయిజ పట్టణానికి చెందిన జి.సునీత తండ్రి జి.దేవన్న ,

### డి.సుధీర్,టీచర్ తిమ్మప్ప ఇద్దరూ విజయం సాధించారు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజా పట్టణంలోని వారి గృహం దగ్గరికి వెళ్లి జి.సునీతనుశాలువాతోసన్మానించడం, యువజన పార్టీ ఆఫీస్ లో సుధీర్ కూడా శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపిన గద్వాల జిల్లా యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్. తిరుమలేష్ మరియుజిల్లా జనరల్ సెక్రటరీ కె.యం.ఆర్.యేసు, రాజేష్ మరియు అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మరియు వైస్ ప్రెసిడెంట్ గణేష్ నవాజ్, మరియు ఐజ మండల అధ్యక్షులు మహేష్ నాయుడు మరియు వివిధ మండలాల అధ్యక్షులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఉద్యోగం సాధించిన సునీతను, సుధీర్ ను సన్మానించారు. అనంతరం యువజన నాయకులు మాట్లాడుతూ అయిజ మండలం నుండి అతి చిన్న వయసులో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా గొప్ప విషయమని, కష్టపడి చదువుతే విజయం ప్రతి ఒక్కరూ సొంతమని నిరూపించిన సునీత ,సుధీర్ అని, యువతకు ఆదర్శంగా నిలబడాలని కుటుంబ సభ్యులు సమక్షంలో జిల్లా, అసెంబ్లీ, మండలం, యువజన నాయకులు అభినందనలు తెలిపి స్వీట్ తినిపించారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు

### కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకంలి

### బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపడం హర్షించదగిన, చారిత్రాత్మకం"

### కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిలి

ప్రజా గొంతుక/షాద్ నగర్

కేశంపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలకు నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల






శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, "బీసీలకు 42% రిజర్వేషన్ మరియు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపడం హర్షించదగిన, చారిత్రాత్మక సంఘటన" అని ప్రశంసించారు. ఈ నిర్ణయాలు సామాజిక న్యాయం సమానత్వాన్ని సాధించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



స్టేషన్ ఘన్‌పూర్, రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం చిల్పూర్ మండల కేంద్రంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చిల్పూర్ మండలానికి చెందిన 49మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 49లక్షల 05వేల 684రూపాయల విలువ గల చెక్కులు అలాగే 49మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 33వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 98మంది లబ్ధిదారులకు 66లక్షల 39వేల 184రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు.?రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ఆమోదం పట్ల విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన - సరితమ్మ...

రాహుల్ గాంధీ మాట ఇచ్చారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశారు,-ర్యాలీలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక ):







జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిసి రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి రాజ్యాంగనిర్మాతడా.బి.ఆర్.అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహా వరకు విజయోత్సవ ర్యాలీగా చేరుకుని పూలమాలలు వేసి నివాళులుఅర్పించిసాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రివర్యుల చిత్రపటాన్నికి పాలాభిషేకం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,బిసి సంఘం రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు, ఓబిసి సెల్ జిల్లాఅధ్యక్షుడునల్లారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ...దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ అసెంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చరిత్ర నిర్ణయమని సరితమ్మ హర్షం వ్యక్తం చేశారు.. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అలాగే ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతోఆమోదంపొందిందన్నారుదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సాహసభృత నిర్ణయం అని నిర్ణయంతో దేశంలోని అందరితో తెలంగాణ వైపు చూస్తుందన్నారు..కేంద్ర ప్రభుత్వంలో ఒప్పించి బిల్లు ఆమోదం పొందినందుకు బిజెపి ఎంపీలు కృషి చేసి బీసీలపై ఉన్న తమచిత్తశుద్ధినినేర్పించుకోవాలన్నారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచడంపై సీఎం రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రివర్యులకు గద్వాల నియోజకవర్గ ప్రజానీకం తరఫునుండి సరితమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్,ఎల్లప్ప,డిటిడిసి నర్సింహులు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, అచ్చన్న గౌడ్, కోటేష్,జమ్మిచేడు ఆనంద్,సురేష్,యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, జిల్లా జనరల్ సెక్రటరీయేసు,డి.ఆర్.శ్రీధర్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, తిమోతి, ఎన్టీఆర్, జగదీష్,ఆనంద్ గౌడ్,చేపల చిన్న,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, చింతరేవుల సురేష్,బెందల రాజేష్,నర్సింహులు, రాజేష్ కుమార్,కీఫాయిత్,జలీల్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ, తాలుకా,మండల, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ఆయా స్థాయిల అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరైన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు

రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి..
రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి భువనగిరి మార్చ్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి



రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు పడుతున్నారు అని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది.ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రియదర్శిని మేడి సూచించారు.

# వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలంటే కృషి, పట్టుదల కావాలి

క్రిష్ణ స్వీట్స్ అండ్ ఫ్యామిలీ ధాబా ప్రారంభోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
హాజరైన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్ బచ్చలి నరసింహ ప్రజా గొంతుక/షాద్ నగర్





షాద్ పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిష్ణ స్వీట్స్ అండ్ ఫ్యామిలీ ధాబా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్ బచ్చలి నరసింహ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలంటే కృషి, పట్టుదలతో పాటు వ్యాపారంలోని మెలకువలు నేర్చుకొని, వినియోగదారులను సంతృప్తిపరిచే విధంగా వారి మనసు గెలిచేలా వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాజమాన్యం వినోద్ బాటి, సాగర్ బాటి, అనిల్ బాటి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినియోగదారుల మనసు గెలిచే విధంగా స్వచ్ఛమైన నీతి మిఠాయిలు మరియు అద్భుతమైన రుచులు కలిగిన వంటకాలను అందించి, వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని మరియు వ్యాపారంలో మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనూప్ మరోటియా, దినేష్ సాగర్, శివా చారి, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు. క్రిష్ణ స్వీట్స్ అండ్ ఫ్యామిలీ ధాబా యాజమాన్యం వారికి ఈ కొత్త ప్రయాణంలో విజయం సాధించాలని ఈనాడు దిన పత్రిక తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



## . శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు కు ఆహ్వానం.....

–ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన నాయి బ్రాహ్మణి సేవ సంఘం సభ్యులు,

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 20( ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలో వచ్చేనెల(ఏప్రిల్) 6వ తేదీన శ్రీరామనవమిసందర్భంగా గద్వాల పట్టణంలోని రాంనగర్ శ్రీ రామాలయం దేవస్థానం నందు నిర్వహించే,శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడును నాయి బ్రాహ్మణి సేవ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేసి,ఆహ్వానించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం పట్టణంకి చెందిన వారు ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత వారికి అందజేసారు.లంక నాగేశ్వరరావు చర్ల మండలం కొత్తగూడెం గ్రామం 60000.వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బోర్ధుల వితరణ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాలకు వెలమల గంగాధర్, చుక్క పెద్దులుల జ్ఞాపకార్థం రెండు గ్రీన్ బోర్డులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రామ్, లక్ష్మణ్, రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉమ, లు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకు హరీష్ రావు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పుతో చెంపపెట్టు.

జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 20 :



ప్రశ్నించే గొంతుక హరీష్ ని అణిచివేయలని చూసిన సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది.ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధి ఇక కట్టి పెట్టు హరీష్ రావు గారి చిట్టచివరి బొటన వేలు వెంట్రుక కూడా పీకాలేరు అని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటది.రేవంత్ రెడ్డి కి కంటిలో నులుసు లా మారి ప్రతిరోజూ ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు పై ఈ ప్రభుత్వం సీఎం అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హై కోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది.ఉద్యమకారుడు ప్రజా నాయకుడు హరీష్ రావు ని ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు తప్పు, ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరు. మీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసుకు అస్సలు భయపడరు.హరీష్ రావు మీకు ప్రజాక్షేత్రంలో గోరి కట్టుడు ఖాయం ఇక కాస్కో రేవంత్, మెదక్ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ హెచ్చరించడం జరిగింది.

## ఎంపీ ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన గుమ్మడి మధుసూదన్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మల్కాజిగిరి పార్లమెంట్ మెంబర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదన్ రాజ్ ముదిరాజ్,పిట్ల ఆంజనేయులు ముదిరాజ్, సూర్యనారాయణ ముదిరాజ్ తదితర ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ - రిపోర్టర్ రవీందర్ గౌడ్



ఫరూఖ్ నగర్ మండలం పరిధిలోని బీమరం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్. యువ నాయకుడు రాఘవేందర్ గౌడ్ కొత్తగా ఖరీదు చేసుకున్న ఇన్నోవా క్రిస్టా వాహనాన్ని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి రాఘవేందర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, కుమ్మరి మల్లేష్, అజయ్, సతీష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు. రాఘవేందర్ గౌడ్ కు కొత్త వాహనం ద్వారా సురక్షితమైన విజయవంతమైన ప్రయాణాలను కోరుకుంటూ, ప్రజా గొంతుక తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 20 మార్చి 2025.



చెన్నారావుపేట మండల కేంద్రంలోని, సిద్ధార్థ హై స్కూల్ లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు, 9వ తరగతి విద్యార్థులు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థలు చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షా సమయంలో ఎలాంటి ఒత్తిడికి , భయందోళనలకు గురి కావద్దని అన్నారు. మానసికంగా ప్రశాంతతగా ఉండి ,ఎంతో ఉత్సాహంగా పరీక్షలను రాయాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంగా ఎంచుకొని ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్‌లో ఎన్నికల కోలాహలం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో ఎన్నికల కోలాహలం మొదలైంది. మార్చి 17 నుంచి 19 తేది వరకు నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగగా,మొత్తం 34 మంది సభ్యులు వివిధ పదవులకు నామినేషన్ వేశారు.నామినేషన్ల ప్రక్రియ రేపటి వరకు కొనసాగుతుంది.అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు,జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, లైబ్రరీ సెక్రటరీ,ట్రెజరర్, స్పోర్ట్స్ %ు% కల్చరల్ సెక్రటరీ,మహిళా ప్రతినిధి పోస్టుల భర్తీ కోసం పోటీ జరుగుతోంది.ఈ నెల 22న నామినేషన్ ఉపసంహరణకు గడువు కాగా,అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఉపసంహరణ ప్రక్రియ ముగిసి, 5 గంటలకు తుది జాబితాను బార్ నోటీసు బోర్డుపై ప్రకటించనున్నారు.ఈనెల 27న ఎన్నికల జరగనున్నాయి అదేరోజు సాయంత్రం ఫలితాలు కుడా వెలువడనున్నాయి.ఎన్నికల నిర్వహణ బాధ్యతను చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పలువెల గణేష్ బాబు,అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లుగా ఎర్రపాటి కృష్ణ,పాల రాజశేఖర్ నిర్వహించనున్నట్లు తెలిపారు.





## నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబెర్ వద్దేపల్లి రాంచందర్ కు వినతి పత్రం ఇచ్చిన ఎ.ఐ.ఎ.వై.యస్ రాష్ట్ర కమిటీ

ప్రజా గొంతుక కూకట్ పల్లి

అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ ను హైదరాబాద్ దిల్ కుశ గెస్ట్ హౌస్ లో కలిసారు.వారికి రాష్ట్ర కమిటి అధ్యక్షులు కాడారం వినయకుమార్ వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రము లోనే 125 అడుగుల అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద చెత్త చెదారం తో నిండి వున్నది అలాగే అక్కడ ఉన్నటువంటి మ్యూజియం ను తెరిచి సందర్శకులను అనుమతించాలని వారిని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, మాల విద్యావంతుల వేదిక ఫౌండర్ ప్రెసిడెంట్ నిమ్మ బాబురావు,దాసరి లక్ష్మయ్య,రాష్ట్ర అధ్యక్షులు సమతా సైనిక్ దళ్,కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్,పంజాగుట్ట విగ్రహ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, జాయింట్ సెక్రటరీ ప్రభుదాస్, నవీన్ కుమార్, డి. వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 20 :

మెదక్ జిల్లా. శివంపేట మండలంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు నాలుగు సెంటర్లు కేటాయించడం జరిగింది. మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఇందులో జడ్పీహెచ్ఎస్ శివంపేట, చెంది, దొంతి గోమారం కలవు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే మొత్తం విద్యార్థులు 514 ప్రభుత్వ విద్యార్థులు మరియు 10 మంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు హాజరవుతున్నారు. పరీక్షా సమయం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ( బాలురు 262 బాలికలు 252 కలరు) ప్రైవేట్ విద్యార్థులు 10 మంది బాలురు హాజరవుతున్నారు పరీక్షకు హాజరై విద్యార్థులు పరీక్షా సెంటర్ కి ఒక గంట ముందు చేరేటట్టు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సూచించారు. మరియు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంఈఓ తెలియజేశారు.

## ప్రజ్ఞాపూర్ రామాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

మొదటి సారిగా మా రామాలయంకు తలంబ్రాల రాక

భక్తితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు

ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు

భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా గురువారం నాడు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామంలోని రామాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా రామాలయంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు.



# నేటి నుండి ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, మార్చి, 21 2025 :



జిల్లాలో ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న ఎస్.ఎస్.సి. పరీక్షల కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4 వేల 730 మంది బాలురు, 4 వేల 468 మంది బాలికలు, గతంలో అనుత్తీర్ణులైన 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం?ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గం॥ల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, 3న ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాన్స్ %ఁ% అరబిక్), ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓ. ఎస్. ఎస్సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాన్లిట్ %ఁ% అరబిక్) పరీక్షలు ఉ ంటాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేత, పరీక్ష సమయానికి అనుకూలంగా విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు టి.జి.ఎస్.ఆర్.టి.సి. బస్సు సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా, పరీక్ష కేంద్రాలలో పారిశుధ్యం నిర్వహణ ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, విద్యార్థులు హాల్ టిక్కెట్లు %ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, పరీక్షల విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 7032463114, 9440688034 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

-మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల డిమాండ్ ను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామోదర్ రాజనర్సింహా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి-మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




దశబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు.గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్సీ సెల్ బ్లాక్,మండల కమిటీ అధ్యక్షులు ఊదరి నరసింహ ,ఊదరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి దామోదర రాజనర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు.ఎస్సీ వర్గీ కరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరిం చారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకు తగినట్లుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లు ఊదరి నరసింహ,గుడ్డేటి యాదయ్య బక్క శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బర్రె నరసింహ ఎర్రగుంట వెంకటేష్,కొమ్ము లక్ష్మయ్య,బండమీది వెంకటేష్ బండమీది ఎల్లయ్య,ఊదరి రమేష్,ఎర్ర శంకర్,ఊదరి శంకర్,మాదాని గోపాల్,వస్తం గంగారాములు,గుడ్డేటి దశరథ, బోయ వెంకట్,బోయ ఆనంద్ ,బోయ అరవింద్, బోయ సంపత్,తూర్పుంటి వంశీ,దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

-ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని కాంగ్రెస్ ఐ ఎన్టియుసి చౌటుప్పల పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాజీవ్ యువ వికాస పథకంలో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5,000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకుసుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80% వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు.రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తికరమైన యువత ఆధార్ కార్డు,క్యాస్ట్ ఇన్కం సర్టిఫికెట్లు జతచేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# అపర భగీరథుడు మన ఎమ్మెల్యే శంకరయ్య

లక్ష్మీదేవి పల్లి కల సాకారం అయిన వేళ ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ జెడ్పీటీసి, ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షులు పి. వెంకట్రామిరెడ్డి ప్రజా గొంతుక/, షాద్ నగర్





లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణంపై గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పి రాజకీయ పబ్బం గడిపిందని, కానీ పలిక్క పాటు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేసి ప్రభుత్వ అనుమతులు పొందడం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గొప్ప కృషికి నిదర్శనం అని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షులు, షాద్ నగర్ జెడ్పీటీసి పి. వెంకట్రామిరెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ను పలువురు ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి గొప్ప బహుమతి లక్ష్మీదేవి పల్లి రూపంలో ఇచ్చిందని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి గత ప్రభుత్వం చేతకాక చేతులెత్తేసిందని, ఏడాదిలోనే గొప్ప అభివృద్ధి సాధించే దిశగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్తశుద్ధిని ఆయన ప్రశంసించారు. చేయూతన్న తపన, దీక్ష, కార్యదక్షత ఎమ్మెల్యే శంకర్లో మొదటి నుండి ఉందని, ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎన్నో ఉద్యమాలు ఆయన మలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల చిరకాల వాంఛ ఎమ్మెల్యే శంకర్ ద్వారా నెరవేరడం చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని వెంకట్రామిరెడ్డి అన్నారు. అదేవిధంగా, ప్రభుత్వం నీటిపారుదల శాఖకు రూ. 23,354 కోట్లు కేటాయించారని, ఇందులో కృష్ణా, గోదావరి పరీవాహకంలో ప్రాధాన్య ప్రాజెక్టులకు రూ. 8,774 కోట్లను ప్రతిపాదించారన్నారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో 4,22,911 ఎకరాలను 2025-26లో సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, రూ. 23,354 కోట్లలో రుణాల చెల్లింపు, ఉద్యోగుల జీతభత్యాలు, ప్రాజెక్టుల నిర్వహణకు గాను రూ. 12,500 కోట్లు పోగా, మిగతా రూ. 10,754 కోట్లను ప్రాజెక్టుల నిర్మాణాలకు వెచ్చించనున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ శాఖకు రూ. 19,349.24 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 29,766 కోట్లు, 2024-25లో రూ. 22,284.96 కోట్లను కేటాయించిన విషయం తెలిసిందే. గత ఏడాదితో పోలిస్తే, ఈ సారి కేటాయింపులు రూ. 1,069.99 కోట్ల మేర పెరిగాయి. కాగా, తాజా బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరోసారి రుజువైందని జెడ్పీటీసి వెంకట్రామిరెడ్డి అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ప్రజలకు చిరకాల వాంఛిత కలను సాకారం చేస్తుందని ఆశిస్తూ, ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కృషిని ప్రశంసిస్తున్నాము.

# ఎస్సీ వర్గీకరణతో మాదిగల 70 ఏళ్ళ కళ నెరవేరింది

ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. కుల్కచర్ల ఎమ్మార్పియస్ గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్పియస్ గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.ఎస్సీ వర్గీకరణ కల మాదిగల ఆకాంక్షయని,ఎస్సీ వర్గీకరణతో మాదిగల జీవితాలను మారుస్తుందని మాదిగ యువత,ఉద్యోగుల యొక్క అత్యంత ప్రగాఢ విశ్వాసం అన్నారు.ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని మాదిగలు ఎన్నో పోరాటాలను చేస్తూ వస్తున్నారు.మాదిగల ఆకాంక్ష చిరకాల స్వప్నాని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం ద్వారా బిల్లును ఆమోదం తెలపడం హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రివర్గానికి వారు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. మాదిగ జాతి ప్రజలు 70 ఏళ్ల స్వాతంత్రం సిద్ధించిన కూడా మాదిగలు నేటికీ బీదరిక బ్రతుకులతోనే జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. మాదిగలు ఎవరి పట్ల కూడా అమర్యాద చూపకుండా అందరితో సన్నిహితంగానే స్నేహభావంగా మెలుగుతూ ఉంటున్నారని అన్నారు.విద్యా ఉద్యోగాలలో అన్యాయం చేకూరుతుందని దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేస్తూ తమకు ఎప్పుడు న్యాయం జరుగుతుందని ఎదురుచూసిన గత ప్రభుత్వాలు మాదిగల యొక్క వర్గీకరణ డిమాండ్ ను నెరవేర్చలేదని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన సూచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం తెలిపి ఉప కులాలతో పాటు మాదిగలకు ఎంతో మేలు చేశారని కొనియాడారు.ఉప కులాలు,మాదిగల పక్షాన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజా గుంతక న్యూస్/ చౌటుప్పల్





భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళుతు%శీ%డగ చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు పెద్దిటి బుచ్చిరెడ్డి కర్నాటి వెంకటేశం బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీమాధవరెడ్డి కొత్త పర్వతాలు యాదవ్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ చిన్నం బాలరాజు కురుమ మెట్టు మహేశ్వర్ రెడ్డి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉడుగు మల్లేష్ గౌడ్ గుండెబోయిన అయోధ్య యాదవ్ సుర్వి మల్లేష్ గౌడ్ ముసుకుంట్ల నరసింహ గౌడ్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఎండి పాషా నల్లవరాజు రమేష్ మున్నా చెక్క రాములు చెవకొని మహేష్ జువ్వి శివ బాలగోని శ్రీనివాస్ బండ్ల శ్రీకాంత్ దోర్నాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పి.హెచ్.డి. విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

కామారెడ్డి జిల్లాకు చెందిన క్రాంతిరాజ్ పి.హెచ్.డి.విద్యార్థి ఇంటి ఆర్థికపరిస్థితుల వలన యూనివర్సిటీ ఫీజు బకాయిలతో పాటు అంతిమ పరీక్ష ఫీజు కూడా చెల్లించలేని స్థితిలో ఉండడం వలన డాక్టరేట్ పట్టా పొంది తన ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఆ పరిశోధన విద్యార్థికి గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రో కాశీరాం చేతుల మీదుగా తెలంగాణ ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్,ప్రధాన కార్యదర్శి జె. ప్రేమ్ చెక్కు రూపంలో 25వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందించడం జరిగింది. ప్రిన్సిపాల్ ప్రో. కాశీరాం మాట్లాడుతూ పేద విద్యార్థులకు అత్యవసరమైన సమయంలో ఆర్థిక సహాయం చేస్తూ, ఆపన్నహస్తం అందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ యొక్క పే బ్యాక్ టు సొసైటీ సేవలను మెచ్చుకొంటూ, ప్రతి ఒక్కరు వీరిలాగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో. రామేశ్వర్ రావ్,భీం రాజ్ మొదలగు హెల్పింగ్ హాండ్స్ సభ్యులతో పాటుగా ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగులు ప్రో.కే.అరుణ్, ప్రో.రామకృష్ణ కే.శంకర్ మాంగ్,కళ్యాణ్ తో పాటుగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్కకి మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల



కార్పొరేషన్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు ,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు. ఐబి చౌరస్తాలో ఎస్ సి వర్గీకరణ బిసి బిల్లు 42 శాతం అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుతూ టపాకాయలు పేల్చి సంబరాలు జరిపినారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పెంపుపై హర్షం

సాయిని యాదగిరి వలిగొండ మార్చి 20 ప్రజా గొంతుక ప్రతినిధి



బీసీ రిజర్వేషన్ బిల్ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి శు భాకాంక్షలు తెలిపారు అలాగే స్వీట్లు పంపిణీ చేశారు బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ కంకల కిష్టయ్య ఎమ్మె లింగస్వామి నోముల మల్లేష్ బత్తిని సహదేవ్ బత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవతరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థికి విద్యార్థులకు బ్యాడ్లు పెన్నులు పరీక్ష సామాగ్రి వితరణ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ నవతరం ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు నవతరం గౌరవ సభ్యులు కుంపటి శ్రీనివాసరావు మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## .పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లాలో పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు గాను పరీక్ష కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 40 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7,717 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు గాను 40 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 430 మంది ఇన్విజిలేటర్ లు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 14 మంది సెంటర్ కస్టోడియన్ లు, 40 మంది సిట్టింగ్ స్క్వాడ్ లు, 40 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మార్గాలలో ఆర్టిసి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో కూడా విద్యార్థులు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడదని తెలిపారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందిల్లాలో మార్చ్ 5వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ఈసందర్భంగాతెలియజేశారు.



## ముగిసినఇంటర్పరీక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 20( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ముగిసినట్లు చీఫ్ సూపర్డెంట్ గోవర్ధన్ శెట్టి ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీరాములు తెలిపారు. నేడు పరీక్షా సెంటర్ ను డి ఈ సి సభ్యులు పరిశీలించగా, పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లుతెలిపారు. నేడు పరీక్షలో భాగంగా రెండవ సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులకు జరిగిందని ఇందులో భాగంగా పరీక్షా సెంటర్ కు 96 మంది విద్యార్థులను కేటాయించగా 93 మంది హాజరైనట్లు ముగ్గురు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.

## బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్రమైన అన్యాయం.

రేవంత్ రెడ్డి సర్కార్, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20( ప్రజా గొంతుక):

కచ్చితంగా విద్యా రంగానికి 15% బడ్జెట్ ను కేటాయించాలి.బీఆర్ఎస్వి గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.. విద్యను పాతాళానికి తొక్కుతున్న రేవంత్ రెడ్డి.అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.53 శాతమే అనగా 23108 కోట్ల బడ్జెట్ ను విద్యా రంగానికి కేటాయించడం వల్ల విద్య పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఈ కాంగ్రెస్ సర్కార్ మన ముందు కనబడుతుంది అని అన్నారు.ఇప్పటికే ఈ రాష్ట్రంలో దాదాపు 8,000 కోట్లు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు అనగా స్కాలర్షిప్లుగాని ఫీజురియంబర్స్మెంట్ గాని పెండింగ్లో ఉన్నాయి.కానీ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా సరిపోని పరిస్థితి ఉన్నది.హామీలు మాత్రం గంపేడిచ్చి బడ్జెట్ మాత్రం అరకొర కేటాయించి విద్యా వ్యవస్థను అందా:పాతాళానికి తొక్కడం దుర్మార్గం అని అన్నారు.ప్రతి విద్యార్థికీ 5 లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్లో సున్నా కేటాయింపులు.ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసే లేదు.. ప్రతి మండలానికి ఒకటి అని చెప్పి నేడు నియోజకవర్గానికి ఒకటి ఇంటర్నేషనల్ స్కూల్ఇస్తామనిఅనడందానికిబడ్జెట్కేటాయించకపోవడం దుర్మార్గం.ప్రతి మండలానికి ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు మోసం.ప్రతి మండలంలో నవోదయ విద్యాలయంతో పాటు బీసీలకు ఒక కొత్త గురుకులం అని చెప్పడం మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు.





## దుగ్గొండి లో ముఖ్యమంత్రి ఎమ్మెల్యేచిత్రపటాలకుపలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

బీసీలకు 42% రిజర్వేషన్ మరియుఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో చట్టం చేసి ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మన సీఎం రేవంత్ రెడ్డి కి మరియు దొంతి మాధవరెడ్డి కి బీసీమరియు ఎస్సీ మ సమాజం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ మరియు దుగ్గొంది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో మరియు ముఖ్య అతిధి గా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తోకల శ్రీనివాసరెడ్డి హాజరుకాగా మండలం లోని కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు, యూత్ నాయకులు మహిళా నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ప్రవేశపెట్టినందుకు నాయకులు అందరూ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం జరిపి కృతజ్ఞతలు తెలిపారు..

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

చింతల రాజు ముదిరాజ్ మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మల్కాపురం పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు నియోజవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాజు ముదిరాజ్. ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో శామకూర మధు కేతరాజు శ్రీకాంత్ బొల్లమోని శ్రీకాంత్ బొల్లమోని నరేందర్ ముఖేష్ సాయి కృషి తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజా సేవలో తిరిగి రావాలని ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మళ్లీ తిరిగి ప్రజా సేవలో రావాలని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఉమామహేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవాలయ కమిటీ డైరెక్టర్ పవన్, నోముల తిరుపతయ్య గౌడ్,బల్మూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్,నాయకులు శివ,కురుమయ్య కాంగ్రెస్ పార్టీ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ కి బియ్యం వితరణ.





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో ఇల్లూరు వాస్తవ్యులు కీర్తిశేషులు కోట యోబు జ్ఞాపకార్థం వారి కుమారుడు కోట వెంకట్ గారు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి 25 కేజీలు బియ్యం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి బియ్యం అందజేసిన కోట వెంకట కి ప్రత్యేక ధన్యవాదాలు యోబు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్ గారు పాల్గొన్నారు.



## లారీ ని ఢీకొన్న కారు ఒకరు మృతి

ముగ్గురికి గాయాలు గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20 ( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, 44వ జాతీయ రహదారిపై ...ఉండవెల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ని రైల్వే ఆర్ఓబి సమీపంలో గురువారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో ముందుగా వెళుతున్న లారీని వెనుక భాగం నుంచి కారు ఢీకొనగా ప్రమాదంచోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి ఏపీ రాష్ట్రం రాజంపేట ప్రాంతానికి వెళ్తున్న కారు ప్రమాదానికి గురైంది .కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరియు డ్రైవర్ ప్రవీణ్ ఉన్నారు. ప్రమాదంలో కారు డ్రైవర్ ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి ప్రమాద విషయాన్నీ తెలుసుకున్న ఉండవెల్లి ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించిక్షతగాత్రులను చికిత్స నిమిత్తం హాస్పటల్ కు తరలించినట్లు తెలిపారు.

# అచ్చంపేట పట్టణంలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు మహిళల అరెస్టు రిమాండ్

12 తులాల గోల్డ్, 6.5 తులాల సిల్వర్ రికవరీ స్పెషల్ టీం డిఎస్పి శ్రీనివాసులు,సిఐ రవీందర్,ఎస్సైలు రమేష్,ఇందిరమ్మ ను అభినందించిన ఎస్పీ ఇప్పటివరకు జిల్లాలో 30 కేసులను చేదించాం సీసీ ఫుటేజ్ ద్వారా క్రైమ్ రేటు తగ్గించవచ్చు మీడియాతో వెల్లడించిన ఎస్పి రఘునాథ్ గైక్వాడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఇటీవల అచ్చంపేట పట్టణంలో వెంకటేశ్వర కాలనీలో జరిగిన దొంగతన సంబంధించి అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ సీఐ,ఎస్ఐలు ప్రత్యేక టీం ద్వారా అన్వేషణ చేసి నిందితులను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపుతున్నామని ఎస్పి రఘునాథ్ గైక్వాడ్ తెలిపారు. గురువారం అచ్చంపేట డిఎస్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 16న పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ ఒక గృహంలో ఇద్దరు మహిళలు బురుకలు ధరించి.. దొంగతనానికి పాల్పడిన ఏ వన్ నిందితురాలు అచ్చంపేటకు చెందిన టైలరింగ్ పనులు చేస్తూ ఉన్న వలపట్ల అశ్విని,ఎ2 గా పెంట్లవెల్లి గ్రామం హైదరాబాదులో నివాసం ఉంటున్న చాపలస్తావని అనే ఇద్దరు మహిళలు 12 తులాల బంగారం 6.5 కులాల సిల్వర్ దొంగిలించారని వివరించారు. ఏ1 నిందితురాలు అశ్విని చంపాపేట పట్టణంలో టైలరింగ్ చేస్తున్న క్రమంలో తనకు పరిచయాలను పెంచుకొని వారి ఈ పరిస్థితులను ముందుగా రెక్కీ నిర్వహించి, ఆన్లైన్లో బురకలు కొనుగోలు చేసి పక్క ప్రణాళికతో హైదరాబాద్ కు చెందిన శ్రావణి తో కలిసి ఈ దొంగతనానికి పాల్పడ్డారన్నారు. స్పెషల్ టీం ద్వారా..ఆ దొంగలను పట్టుకునేందుకు అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ తో పాటు సిఐ అరవింద్, ఎస్సై రమేష్, ఇందిరమ్మ ఇతర పోలీసు సిబ్బంది చాకచక్యంగా సిసి ఫుటేజ్ లను పరిశీలించి ఒక ఇద్దరు నిందితులను గురువారం అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడంతో పాటు 12 తులాల బంగారాన్ని సిల్వర్ ను రికవరీ చేశారన్నారు. అందుకు స్పెషల్ టీం ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఇప్పటివరకు జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గంలో 24 కల్వకుర్తిలో మూడు సుమారు 30 దొంగతనాల కేసులను జిల్లా పోలీస్ చేదించారన్నారు. సీసీ ఫుటేజ్ ల ద్వారా నివారించవచ్చుపట్టణాలు గ్రామాలలో సీసీ ఫుటేజ్ లో ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలు-ఘోరాలు దొంగతనాలను పూర్తిగా అరికట్టడం మరింత సులువుతారం అవుతుందని, అందుకుగాను ప్రజలు ప్రధానంగా వ్యాపారం చేసే షాప్ యజమానులు వీలైనన్ని ఎక్కువ సిసి ఫుటేజ్ లో గ్రామాలలో పట్టణాలలో కాలనీలలో ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. తద్వారా ప్రజల పూర్తి సహకారం ఉంటే క్రైమ్ రేటును తగ్గించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సివియర్ డిసిబిలిటి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పరిధిలో జయశ్రీ ఫంక్షన్ హాల్ నందు సీవియర్ డిసిబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన కర్నాట అనిల్ స్వప్న మరియు వారి స్నేహితులు వచ్చి సమకూర్చిన నిత్యవసర సరుకులు చౌటుప్పల్ చుట్టూ రా ఉన్న కండరాల క్షీణిత వెన్నుముక తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు 50 మందికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ స్థానిక వైద్యాధికారి కాటంరాజు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పాణి చేతుల మీదుగా ఒక్కొక్కరికి 2000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ దివ్యాంగుల సమస్యలు వివరించారు.ఎమ్మార్వో మాట్లాడుతూ ధైర్యంగా ఉండండి మీలో అద్భుతమైన ప్రతిభ ఉంటుంది మీ అధ్యక్షుల వారు కోరినట్లుగా స్థలం గురించి అడిగారు.అది ఇప్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు.అలాగే వైద్యాధికారి మాట్లాడుతూ ఫిజియోథెరపీ ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తూ ఏ సమస్య వచ్చినా దావాఖానకు రండి మీకు అందుబాటులో ఉంటానని మాట్లాడడం జరిగింది. అలాగే డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగానే మీరు చూపించుకోవాలి ప్రైవేట్ దావఖానాలకు వెళ్లొద్దు.అన్ని రకాలుగా మీకు సహకరిస్తాము అని తెలిపారు .



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ మార్చి 20 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యువత బెట్టింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

-ఎస్ ఐ యుగంధర్ వలిగొండ మార్చి 20 ప్రజా గొంతుక ప్రతినిధి

మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి గోడపత్రికను ఆవిష్కరించిన ఎస్.ఐ యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత బెట్టింగ్ లకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి క్రికెట్ ఐపీఎల్ ఆటలు నడుస్తున్న సందర్భంగా యువత బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలను క్షణికావేశంలో తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. బెట్టింగులకు పాల్పడవద్దని,ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని, తమ విలువైన జీవితాన్ని , మహనీయుల ఆలోచన విధానాన్ని ఆదర్శం తీసుకొని యువత సమాజానికి సేవా దృక్పథం వైపు నడుచుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి, అయిలపాక స్వామి, గుంటోజు నరసింహ, బొడిగే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నం చిరంజీవి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



నర్సంపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నం చిరంజీవి అన్నారు. మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ల కార్పొరేషన్ల ద్వారా రూ.6 కోట్లతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకురావడం హర్షనీయమని వెల్లడించారు.ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.3-4 లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని అన్నారు ఈ పథకాన్ని అమలుపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ 70 ఏళ్ల దోపిడీ, 40 ఏళ్ల కళ,30ఏళ్ల పోరాటం కొన్ని లక్షల మంది కార్యకర్తల త్యాగం ఒక బలమైన నాయకుడు నాయకత్వం ఇది వర్గీకరణ చట్టం ముమ్మాటికీ మందకృష్ణ అన్న ఉద్యమ పోరాట ఫలితమే వర్గీకరణ చట్టం ఎస్సీ వర్గీకరణ చట్టం అమలైందని మందకృష్ణ మాదిగ లాంటి వ్యక్తి మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతి చేసుకున్న అదృష్టం అని మాదిగ జాతికి మరో అంబేద్కర్ గా మందకృష్ణ మాదిగను అభివర్ణిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ వెంకట్ బోయ నిరంజన్ బోయ సంపత్ తూర్పుంటి వంశీ బోయ అరవింద్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్ కుమార్ ప్రకాష్ శివకుమార్ అఖిల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

E-Paper.prajagonthukadigital.net

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ   డిజిటల్ పత్రిక

శుక్రవారం 21 మార్చి 2025

# కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 20, కొండమల్లేపల్లి.



పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థికి పేరుపేరునా కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఆశీస్సులు అందించారు. రేపటి నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల్లో మనోధైర్యంతో పరీక్షలను రాయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యకు దిశానిర్దేశం చేసే పదో తరగతి పరీక్షలను ప్రతీ విద్యార్థి సైతం బాగా రాయాలని, తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఆల్‌దిబెస్ట్ చెప్పారు.

# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలినర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్.డ్యాగం శివాజీ

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హార్షనీయమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్.డ్యాగం శివాజీ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాజీవ్ యువ వికాస పథకంలో నిరుద్యోగులు ఆర్థికంగా నిలుదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5,000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకుసుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80% వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరుపితమైందన్నారు.రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తికరమైన యువత ఆధార్ కార్డు,క్యాస్ట్ ఇన్కం సర్టిఫికెట్లు జతచేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.



# బస్టాండ్‌లోచలివేంద్రంప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 20( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని తాసిల్దార్ షాహిదా బేగం,ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ప్రారంభించారు.ఎండలు తీవ్రత కావడంతో దూర ప్రాంతాల నుండి వచ్చి పోయే ప్రయాణికులకు ఇబ్బందిగా మారడంతో అధికారులు గుర్తించి చలివేంద్రంను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి తిరుమలయ్య మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.గద్వాల జిల్లా డిపిఓ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ప్రారంభించారు.

# హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి(2,00,009/-) రెండు లక్షల తొమ్మిది రూపాయలు విరాళం ప్రకటించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 20, కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కొర్ర తండ గ్రామపంచాయతీలో కొలువుదీరుతున్న హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి తన వంతు కృషిగా రెండు లక్షల తొమ్మిది రూపాయలు(2,00,009/-) విరాళం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్. విరాళం ప్రకటించిన రమేష్ నాయక్కు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ హింగ్లా మాత కరుణ కటాక్షాలు నియోజక ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. హింగ్లా మాత చాలా శక్తివంతమైన దేవత అని మాన నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొర్ర తండలో హింగ్లా మాత గుడి నిర్మించడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా హింగ్లా మాత ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై అదేవిధంగా కొర్ర తండా ప్రజలపై ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి బాపోజీ ఖంద్య నాయక్,గోపాల్ నాయక్, పూజారులు లక్ష్మీరామ్, తుల్సీరామ్,తండా పెద్దలు బాగుడు, కొమ్య, ఛత్రియ, నామ,మొత్య,తనేశా,నాను, శంకర్,హేతిరం,గొర్య, తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజ్ నాయక్,యువ నాయకులు చైతన్య నాయక్,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్. ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



రేపటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిమిత్తం మధిర పట్టణం లోని 4 పరీక్షా కేంద్రాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం పరీక్షా కేంద్రం నందు పరీక్షల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు.మధిర టౌన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సీపీఎస్) నందు 180, టీవీఎం ఉన్నత పాఠశాల నందు 230 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు 160 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హ. వా) నందు 160 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం నందు 257 మంది మొత్తంగా మధిర మండలం నుంచి 1049 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి వసతి, ఫర్నిచర్, ఏర్పాట్లు చేస్తూ, వైద్య సిబ్బందిని, పరీక్ష నిర్వహణ సిబ్బందిని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ గా తోట నరసింహారావు, మురళీమోహన్, డి వెంకటేశ్వర్లు, విజయశ్రీ, సాధు సమాధానం, కొమ్ము శ్రీను, వెంకట్రావమ్మ, స్వప్న, నారాయణ దాస్, వీరయ్య, కస్టోడియన్ ఎస్ కె నాగూర్ వలి, సి సెంటర్ కస్టోడియన్ పోలె సుధాకర్ తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అందరూ సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి 5 నిముషాల వరకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు ధరించి రాకూడదని తెలిపారు.

# దామర కొండ కొమురయ్యను పరామర్శించిన తీన్మార్ మల్లన్న టీం.

ప్రజా గొంతుక ప్రతినిధి/ శాయంపేట మార్చి 20 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు దామెరకొండ కొమురయ్య కు ఇటీవల కిడ్నీ ఆపరేషన్ జరగగా విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవి పటేల్ కొమురయ్యను పరామర్శించి అతని ఆరోగ్యం గూర్చి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతు పటేల్ మాట్లాడుతూ కొమురయ్యకు వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటామని ఉంటామని రవి పటేల్ తెలిపారు ఈ పరామర్శలో వారితో పాటు తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు తీన్మార్ జై తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్ స్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ బస్టాండ్ ముందు న్యూడెమోక్రసీ ధర్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న కొత్తగూడెం బస్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూలి కొత్తగూడెం బస్టాండు పాతకాలం నాటిదని ఇది స్థితిలో వస్తాకు చేరుకొని వర్షం వస్తే కురుస్తుంది కింద మొత్తం ఫ్లోరింగ్ పగిలిపోయి కూర్చోడానికి వీలు లేకుండా ఉన్నదని జిల్లా కేంద్రం కావడంతో బస్టాండ్ విస్తీర్ణం కూడా పెంచాలని కొద్ది ప్లేసులలో ఆ హోటల్ లో పార్కింగ్ ల వల్ల బస్సులకు ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు గురవుతున్నారని ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు కూడా సరిపోవడం లేదని మంచినీటి సౌకర్యం కూడా లేదని వేలమంది రోజు వచ్చి పోతుంటే నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా ఏమైనా కొందామంటే బస్టాండ్ లో ఎక్కువ ధరతో అమ్ముతున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కేంద్రమైన బస్టాండ్ కు నిధులు కేటాయించి కొత్తగా మరమ్మతులు చేపట్టాలని హోటల్ పార్కింగ్ ప్లేస్ ని తీసివేయాలని వారి డిమాండ్ చేశారు.అనంతరం డిపో మేనేజర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకురాలు బూరుగడ్డ వెంకటమ్మ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,కోశాదికారి మోత్కూరి మల్లికార్జునరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వి.సురేష్,,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.శ్యామ్,ప్రణయ్ కుమార్ వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏ వెంకన్న,బ్రహ్మానందం,లింగయ్య,రఘు,జస్వంత్,సిద్దార్థ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గుండ్రాతి రమణ గౌడ్

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట గ్రామానికి చెందిన కాకునూర్ వెంకటమ్మ అనారోగ్యంతో తెల్లవారుజామున మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండ్రాతి రమణ గౌడ్ తనవంతుగా ఆర్థిక సహాయంగా రూ.5,000/- అందజేశారు.ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, సురేందర్ రెడ్డి, అమరేష్, రొయ్యల ఆంజనేయులు, లిక్కి శ్రీశైలం, రొయ్యల కృష్ణ, ఇరమోని మల్లేష్, గుంటి జంగయ్య, గుంటి ఆంజనేయులు, గుంటి యాదయ్య, ఇటుమారి శేఖర్, జూలపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొని తమ సానుభూతిని తెలియజేశారు.కాకునూర్ వెంకటమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనస్ఫూర్వక సానుభూతి తెలియజేశారు.

# ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ప్రజా గొంతుక/ కేసముద్రం /మార్చి/ 20



కేసముద్రం మండల ఫోటో మరియు వీడియోగ్రఫీ సభ్యుడైనటువంటి బండారు శ్రీనివాస్ పక్షవాతం తో బాధపడుతున్న వ్యక్తికి తోటి కేసముద్రం మండల ఫోటో %& వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వారు 25,500 రు ఆర్థిక సహాయం మరియు వరంగల్ చందన కలర్ ల్యాబ్ సూరిబాబు గారు 25%నెగ్గ% బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్ర నరేష్ గౌరవ అధ్యక్షులు అనుమాస కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజారి యుగేందర్ మరియు కేసముద్రం మండల కార్యదర్శి చందు దామోదర్ కోశాధికారి బొల్లు సంపత్ జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్ అనిల్ సింగ్ మండల ఉపాధ్యక్షులు %వీణ% రజాక్ మరియు కుర్రా రమేష్ అనుమాస రవి చేతి సంతోష్ %వీణ% రహమాన్ బండారి సంపత్ బండారి అనిల్ వసపర్తి రాము దండు కర్ణాకర్ గొట్టం కిరణ్ డోలి రాజేష్ సంతోష్ శ్రీనివాస్ ప్రవీణ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# నూతన బస్సులను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా పరిగి ఆర్టీసీ బస్టాండ్ లో 5 నూతన బస్సులను డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి-షాద్నగర్ రెండు బస్సులు,పరిగి-మహబూబ్నగర్ రెండు బస్సులు,పరిగి-హైదరాబాద్ వరకు ఒక బస్సును ప్రారంభించామని తెలిపారు.అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపి దేశంలో మొదటి సారిగా ఎస్సి వర్గీకరణ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేను సన్మానించారు.గతంలో ఎమ్మెల్యే నిధుల నుండి బస్ బెస్,టాయిలెట్స్ మరియు బస్టాండ్లో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని సూచించారు.మొత్తం 17 బస్సులు మంజూరు చేయించడం జరిగిందని,రెండు నెలల క్రితం 4 బస్సులను ప్రారంభించడం జరిగిందని,నేడు ఐదు బస్సులను ప్రారంభిస్తున్నామని అన్నారు.మిగతా వాటిని కూడా తొందరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.పరిగి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు నిన్న బడ్జెట్ లో నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులను ఆహ్వానించి ప్రాజెక్టు నిర్మాణానికి తొందర్లోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు.5 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.చదువుకుని చైతన్యం ఉన్నవారికి రూ.4 లక్షల వరకూ ఈ పథకం కింద ఇస్తున్నాం.ప్రతి నియోజకవర్గానికి 4 వేల నుంచి 5 వేల మందికి పని కల్పించవచ్చు అని అన్నారు. వికారాబాద్-పరిగి-కృష్ణా రైల్వే లైన్ సర్వే పూర్తయిందని తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని,ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని,బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా లబ్ది పొందుతారన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,జిల్లా ముఖ్య నాయకులు,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 20 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో మాదిగ జాతి లక్ష్యం ఏబిసిడి వర్గీకరణ సాధించడం జరిగిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ శాయంపేట మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం మూడు దశాబ్దాల పైగా మాదిగ మాదిగ ఉపకులాల కోసం రిజర్వేషన్ల సమాన పంపిణీ కోసం జనాభా దామాశిక ప్రకారంగా రిజర్వేషన్ అమలు చేయాలని 1994 జులై ఏడో తారీఖు నాడు మంద కృష్ణ మాదిగ ఈదముడి గ్రామంలో ప్రారంభమైన దండోరా ఉద్యమం.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అనేక పథకాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానిది ఆరోగ్యశ్రీ తెల్ల రేషన్ కార్డ్ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంచిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానిది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఏ బి సి డి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం ఈ అసెంబ్లీ సెషన్ లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నాం ఎస్సీ లో ఉన్న 59 కులాలకు గ్రూప్1,2, 3లు రిజర్వేషన్ వర్గీకరణ చేయడం జరిగింది.15% రిజర్వేషన్లను 9% మాదిగ మరి 5% మాలలకు ఒక శాతం ఉపకులాలకు కేటాయించడం జరిగింది. భవిష్యత్తులో రిజర్వేషన్లు పెంచే ప్రక్రియ చేస్తే 18 శాతం రిజర్వేషన్లు పెంచితే 12 శాతం రిజర్వేషన్లు మాదిగల కేటాయించి మిగతా ఐదు శాతం మాలలకు ఒక శాతం ఉప కులాలకు కేటాయించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మారేపల్లి బుజ్జన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,ముక్కెర ముఖేష్ మాదిగ అరికిల్లదేవయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రేణిగుంట్ల సదయ్య, మాదిగ మామిడి భాస్కర్ మాదిగ, మామిడిపల్లి సాంబయ్య మాదిగ, గజ్జి సదయ్య మాదిగ,ఆకునూరి మహేష్పోతుగంటి సాంబరాజు మాదిగ ,ఎమ్మార్పీఎస్.మారేపల్లి మోహన్ మాదిగ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పసుల ప్రవీణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మారేపల్లి కట్టయ్య, క్రాంతి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాలలారా మరో పోరాటానికి సిద్ధం కండి.తోటమల్ల రమణమూర్తి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించాలి. రిజర్వేషన్లు ఎత్తివేయడానికి వర్గీకరణ కుట్ర. మనువాదుల కుట్రలో భాగమే వర్గీకరణ బిల్లు. జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు,రిజర్వేషన్లు ఎత్తివేయడంలోనే భాగంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించారని, వర్గీకరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని,వర్గీకరణ బిల్లును రద్దు చేయించడానికి మాలలు మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.ఇల్లందు మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల రమణమూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు మంగళవారం అసెంబ్లీలో అశాస్త్రీయంగా ఆమోదించాలని ఇది పూర్తిగా రాజ్యాంగానికి విరుద్ధమని ఆరోపించారు. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జాతీయ మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షులుగా వేమూరి సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులుగా మల్లిపెద్ది కమలాకర్, సెక్రటరీ అబ్బూరి సునీల్,జాయింట్ సెక్రెటరీ మంద శ్యామ్,కమటం చంద్రకళ, సిహెచ్ రామకృష్ణ,అనబత్తుల నవీన్, గండమల్ల రామకృష్ణ,ముసుగుల రాకేష్, వేమూరి రాజు,ఆనంద్,మేదరి రాజేష్, నీలం సునీల్ బాబు,పూనమల్ల సుదర్శన్, వీరభత్తుల నవీన్,బియ్యని చిరంజీవి చిట్టిమల్ల రాజు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, జిల్లా కార్యదర్శి మద్దిటి జయ, సీనియర్ నాయకులు చందా ప్రవీణ్ కుమార్,జ్ఞాన సుందరం, పిల్లి బాబురావు,గుర్రం బిక్షపతి,మేడిపల్లి దాసు,మైపా ప్రణీత్,చెన్నమల మహేష్,బొబ్బిలి విద్యాసాగర్,బూర్గుల వెంకటేశ్వర్లు,ఆనంద్ రాజు,బోటుమంచితోకల సృజన్ కుమార్ గుడిపల్లి సుధాకర్,బండి సుధాకర్,లక్క మహేష్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# జటోత్ ఠాను నాయక్ 75వ వర్ధంతి ఘనంగా నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జాటోత్ ఠాను వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ జటోత్ ఠాను నాయక్ 75వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు లంబాడ మహా పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ 1950 మార్చి 20 న ముంద్రాయి దొర గుండాలతో పోరాడుతూ వీరమరణం చెందాడని అన్నారు నిజాం ప్రభుత్వం హోం డిపార్ట్మెంట్ నివేదికలు పరిశీలిస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు ఆనాడు తెలిశాయని అన్నారు కమ్యూనిస్టు పార్టీ తెలంగాణకు రాకముందే ఠాను నాయక్ కుటుంబం దొరలను ఎదిరించి భూములపై తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసింది ఠాను నాయక్ కుటుంబమేనని అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ్ గుండాలను నిజాం రజాకారులను ఎదిరించిన ధైర్యశాలి ఠాను నాయక అని అన్నారు ఇలా అనేక పోరాటాలు చేస్తూ ఉంటే ఆయన ఆచూకీ కోసం అనేకమంది ద్రోహులను రజాకారులు నియమించుకున్నారు చివరకు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మొంద్రాయికి సమీపంలో నున్న నీలి బండ తండాలో ఠాను నాయక్ అతని ఉద్యమ సహచరుడుని పోలీసులు పట్టుకొని మొంద్రాయి భూస్వాముల గడిలో ఒక బండి చక్రానికి కట్టేసి అతి కిరాతకంగా హింసించి చంపుతుంటే ప్రజలు కన్నీరు మున్నీరయ్యు అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్.జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు. నాయక్ జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్. జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్. సంపత్ నాయక్. సీతారాం నాయక్.హుస్సేన్ నాయక్. కిషన్ నాయక్.రవి నాయక్.హర్సింగ్ నాయక్.తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో విద్యార్థులు పరీక్షలు రాయాలి

ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో 10వ,తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలి.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య)



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఘంటసాల పెంటయ్య 10వ,తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బాలచందర్ చేతుల మీదుగా పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి 10వ,తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.పరీక్షలు రాసే విద్యార్థులు ఏమాత్రం అలసట లేకుండా ఏకాగ్రతతో,ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అన్నారు.మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో 10వ,తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు.మీ మంచి భవిష్యత్తుకు ఇది ఒక పునాది లాంటిదని తెలిపారు.కాబట్టి పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు ప్రాఖ్యతలు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా 100 శాంతం ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు,మీ పాఠశాల అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# రైతు పోలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి...

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం



జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పోలాలు సరిగా నీటి సరఫరా కోరకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీ 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల, పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరి లో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్వల పై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,మంథని ఈ ఈ బాలరామయ్య ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని తీర్చిదిద్దే శక్తి కవిత్వానికే ఉంది..- బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి యువకవి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి : ఇరుకుల్ల వీరేశం



నేడు ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి (గవర్నర్ అవార్డ్ గ్రహీత) మాట్లాడుతూ,, 1999 యునెస్కో వారిచే నిర్ణయించబడిన ప్రపంచ కవిత దినోత్సవం మార్చి 21 రోజున కవిత్వాన్ని సమాజానికి మరింత చేరువ చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా కవులు కళాకారులకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. గత ప్రభుత్వం కవులు, కళాకారులకు పెద్దపీట వేసింది హైదరాబాదులో ప్రపంచ తెలుగు మహాసభలు కార్యక్రమం చేపట్టడంతో మారుమూలన ఉన్న కవులు కళాకారులకు మంచి గుర్తింపు వచ్చింది సమ సమాజాన్ని తీర్చిదిద్దే శక్తి ఒక కవిత్వానికే ఉంది కవిత్వమే ఒక సందేశం కవిత్వం అనేది మనసుకు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుంది కొత్త పదాల కలయికే కవిత్వం. మనిషి పుట్టినప్పటి నుండి మరణించే వరకు కవిత్వంతో ముడిపడి ఉంది మనిషి జీవితం,ప్రపంచ కవిత్వా దినోత్సవ సందర్భంగా నేను రాసిన కవిత ఎక్కడుంది లోపం ఏమవుతుంది ఈ లోకంఏమో ఈ ప్రపంచమంతా ఎటుపోతుందమ్మో కత్తుల తోనే వంతెన వేసే కసాయి మూకమ్మో. నీరు లేని ఊట బావులనడుగు. చుక్క లేని సెల ఏరునడుగు.ఎండుతున్న అపంటలనడుగు.ఎగురుతున్న పాలపిట్ట నడుగు. ఎక్కడుంది లోపం ఏమౌ తుందో లోకం..కౌలు రైతుల చావులనడుగు .కంటిలోని కనుపాపను అడుగు. గుండెలోని అశ్వాసను అడుగు.పండు టాకు ముసల్లోల్లను అడుగు. ఎక్కడుంది లోపం ఏమౌతుం దొ లోకం.నింగిలోని అమబ్బులనడుగు.పేదవాడి ఆకలిని నడుగు.గర్భ గుడిలో నీ దేవుణ్ణి న డుగు. గాడితప్పిన వ్యవస్థ న డగు. ఎక్కడుంది లోపం ఏమౌతుం దొ లోకం. దుక్కి దున్నే రైతును అడుగు. చదువుకున్న నిరుద్యోగి నీ అడుగు.దగాపడ్డ కళా కారున్ని అడుగు. గడచిపోయిన గతాన్ని అడుగు.ఎక్కడుంది లోపం ఏమౌతుం దొ లోకం.

## విజయవంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు.. - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (4532) మంది హాజరు కావాల్సి ఉండగా, (4428)మంది హాజరు కాగా,(104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.7 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని అన్నారు. మార్చి 5 నుంచి మార్చి 20 వరకు ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ , అదనప కలెక్టర్ ,పోలీస్ శాఖ , రెవెన్యూ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది ,ఆరోగ్య శాఖ, పోస్టల్ డిపార్ట్మెంట్, ఆర్టిసి, పత్రికా విలేకరులకు ఇంటర్మీడియట్ అధికారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎస్సీల వర్గీకరణ న్యాయ పోరాటంలో ఎమ్మార్పీఎస్ కు సబ్బండ వర్గాల అండ

మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగ మే ఎస్సి వర్గీకరణ చట్టం బిల్లు

ఎం ఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ గంగారం న్యూస్/:-



మహబూబాబాద్ జిల్లాగంగారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ పోరాట ఫలితమే ఎస్సి ఎ బి సి వర్గీకరణ చట్టం బిల్లు అమల్లోకి వచ్చినందున మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి మరియు ఎస్సి వర్గీకరణ పోరాటంలో అమరత్వం పొందిన మాదిగ అమరవీరులకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గంగారం మండల ఇంఛార్జి మహబూబాబాద్ జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30సం.రల పోరాట విజయం వెనక సబ్బండ వర్గాల ప్రజలు మరియు ఉద్యోగులు వేపారవేత్తలు కుల సంఘాలు భారతదేశంలో ఉండబడిన అన్ని పార్టీల మద్దతు సహాయ సహకారాలు అందించి మాదిగలు చేసే

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థిక సహాయం అందజేత..

ప్రజా గొంతుక/ షాద్ నగర్ :



ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన కొమ్మురాగి రామకృష్ణ కు చెందిన మేకలు ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం కుక్కలు దాడి చేసి చంపి వేయడం జరిగింది. ఈ దాడిలో 11 మేకలు చనిపోవడం ఇట్టి విషయంపై స్థానిక సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సమస్యను వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు వెంటనే బాధిత కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అతనికి మేకలు తెచ్చుకోవడానికి సుమారు మూడు లక్షల రూపాయలు వచ్చే విధంగా మరింత సాయం అందే విధంగా కృషి చేద్దామని హామీ ఇచ్చారు అనంతరం బాధితుడికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ ఈశ్వర్ మరియు బూరుగుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ నాయకులు తిరుపతి రెడ్డి విశ్వం . దంగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తి నిచ్చిన బడ్జెట్

-తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025-26 ప్రవేశపెట్టింది ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ ను నిన్న అసెంబ్లీ లో ప్రవేశ పెట్టారు అయితే నేడు వర్ధన్నపేట నియోజక వర్గ,వర్ధన్నపేట మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏద్దు సత్యం,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ%s కొత్తపల్లి మాజీ సర్పంచ్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటిని అన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చినటువంటి బడ్జెట్ మహిళలకు విద్యార్థులకు నిరుద్యోగులకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు స్కూలు విశ్వవిద్యాలయాలు రైతన్నలకు ఇటు విద్యుత్తు నీటిపారుదల శాఖ వైద్యం పౌరసర రోడ్లు భవనాలు ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చింది.

# ఖబడ్దార్ కేటీఆర్ అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్న కెటిఆర్

సీఎం పీఠంపై కేటీఆర్ వ్యామోహంతోనే కాంగ్రెస్ ప్రభుత్వపై విమర్శలు

పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలి

మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




అధికారం కోల్పోయి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మతిభ్రమించి సీఎం పీఠంపై కేటీఆర్ వ్యామోహంతోనే కాంగ్రెస్ ప్రభుత్వపై విమర్శలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజోత్సవాల సన్నాహక సమావేశానికి సూర్యాపేటకు హాజరై కెటిఆర్ కాంగ్రెస్ నాయకులపై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడితే ఖబర్దార్ కేటీఆర్ నోరు అదుపులోకి పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన వ్యక్తి హుందాగా మాట్లాడాల్సింది పోయి నిబద్ధత లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సబబు కాదని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై వ్యక్తిగతమైన విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు.మేం తలుచుకుంటే నీ కంటే ఎక్కువ భాష మాట్లాడొచ్చు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. అధికారం పోయినంత మాత్రాన ప్రజాస్వామ్యంలో హుందాగా ఉండడం నేర్చుకోవాలని హితవు పలికారు. 2014 కంటే ముందు ప్రజాప్రతి నిధులు గౌరవంగా మాట్లాడే వారని ప్రస్తుతము ఆ సభ సాంప్రదాయాలను మట్టికరిపించి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ మాట్లాడుతు కేటీఆర్ కు అసభ్యకరమైన మాట్లాడే హక్కు ఎవరిచ్చారని సన్యాసులతో పోల్చడం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని గొప్పలు చెప్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు బీటలు వారిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి ఆర్, దామోదర్ రెడ్డి చొరవతోనే ఎస్ఆర్ఎస్పీ కాలువ ఏర్పాటు అయిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అభివృద్ధి పథంలో కాంగ్రెస్ కోసం వెళ్తుంటే విమర్శలు చేయటం మానుకోవాలని పేర్కొన్నారు.ఎవరు మాట్లాడని భాష బూతులకు కేటీఆర్ మాటలే ఇందుకు నిదర్శనం అన్నారు. మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని అవహేళన చేసే విధంగా మాట్లాడితే ఊరుకునేది లేదని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అసెంబ్లీలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని జాతిపితని మాట్లాడుతున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నోటిని అదుపులో పెట్టుకోవాలని బిఆర్ఎస్ హయాంలో ఇసుక దందాకు పాల్పడిన నీవు కాంగ్రెస్ ప్రభుత్వం పై అవాకులు పేలుస్తే కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇలాగే కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులపై విమర్శలు చేస్తే త్వరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకుల ఇండ్లను ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ ఐఎన్ టియుసి అధ్యక్షుడు రెబల్ శీను, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా.కాంగ్రెస్ సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి దివ్య, యువజన కాంగ్రెస్ నాయకులు సిరివెళ్ల శబరినాద్, జిల్లా సేవాదాల్ మహిళ అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతల, పట్టణ కాంగ్రెస్ నాయకులు సంజయ్, పిడమర్తి శంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి నిధులు పెంచాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పునఃసమీక్షించి ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ సంక్షేమానికి నిధులు పెంచాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ములకపాడు లోని వైయస్ భవన్ లో జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ విద్యా, వైద్యం, గృహ నిర్మాణం,వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని కోరారు. ఎస్ టి,ఎస్ సి,బి సి, మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన దానికంటే అధిక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మండల ఆదివాసి ప్రజల కలల స్వప్నమైన ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకానికి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని వెంటనే నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టాలని దీనివలన ఆదివాసి ప్రాంతాలన్నీ సస్యశ్యామలమవుతాయని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోకి ఇప్పుడు బడ్జెట్లో కేటాయించిన నిధులు కి పొంతనలేదని ఆయన విమర్శించారు.అసంఘటిత రంగాలైన ఆశ అంగన్వాడి వర్కర్ల కు వేతనాల పెంపుకు ఎటువంటి ప్రతిపాదన లేవని ఆయన విమర్శించారు. పోడు భూము సాగు చేసుకునేది పట్టాలిస్తామన్నారని అలాగే గిరిజన గూడెం తండాల అభివృద్ధికి 25 లక్షల నిధులు కేటాయింపు చేస్తామన్నారని దీనికి సంబంధించి సంబంధించి ఎటువంటి ప్రతిపాదనలు లేవని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొరసా చిలకమ్మ, శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి,కాక కృష్ణ, సమ్మక్క, సీల్వ కుమార్,సరియం ప్రసాద్,సోయం పార్వతి, అపకా రంగయ్య, రాంబాబు, ఉబ్బ చిన్నారావు, కల్లూరు శ్రీను , పెనుబల్లి ప్రసాద్, కోడి వీరస్వామి, అపక సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఆర్ డి ఆర్ కు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అంటే అత్యంత ప్రేమ

సేవాదళ్ ను బలోపేతం చేయాలి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి20) సూర్యాపేట:



దామోదర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అంటే అత్యంత ప్రేమ అని సేవాదళ్ ను బలోపేతం చేయాల్సిన బాధ్యత సేవాదళ్ కార్యకర్తలపై ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. జై భీమ్ జై బాపు జై సంవిదాన్ సిద్ధాంతాన్ని ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలని, జోడో జూడో భారత్ మన సిద్ధాంతమని అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతజయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సేవాదళ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్వాతంత్ర పోరాటంలో సేవాదళ్ ముఖ్య పాత్ర పోషించిందని ఆయన అన్నారు.స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకుల నియంతృత్వ , దమనకాండలకు వ్యతిరేకంగా సేవాదళ్ పోరాటం చేసిందని, హిందుస్థాన్ సేవాదళ్ కు మొదటి అధ్యక్షులు గా పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ పనిచేశారని, 1923 లో సేవాదళ్ ను స్థాపించారని,సేవాదళ్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతిపిత మహాత్మా గాంధీ పిలుపు మేరకు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయనిరాకరణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.సేవాదళ్ ఆనాడు ఇండియన్ ఆర్మీగా పనిచెసిందని అన్నారు. సేవాదళ్ అన్ని మతాలు, ధర్మాలు కలిసిమెలిసి జీవించాలని సేవాదళ్ నిరంతరం దేశ సమైక్యత కోసం పనిచేస్తుందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మాజీ మంత్రి ,సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆశీస్సులతో సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తనవంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో ఏనాడు ఇంత ప్రజారంజకమైన బడ్జెట్ ను ప్రవేశ పెట్టలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలు, రైతులు, దళితులు, గిరుజనుల సంక్షేమం కోసం పెద్దసంఖ్యలో నిధులు కేటాయించారని, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని అన్నారు.అసెంబ్లీ లో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దళిత స్పీకర్ పట్ల అసభ్య పదజాలంతో దూషణ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించాలని అన్నారు.సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ రక్షణ కవచంగా వుండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై బిఆర్ ఎస్, బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు సేవాదళ్ నాయకులు తిప్పికొట్టాలని అన్నారు. సేవాదళ్ నాయకులకు తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,పిసిసి అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞాన సుందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి, మకట్ లాల్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములకొండ పద్మ,ప్రధాన కార్యదర్శి దివ్య, సేవాదళ్ నాయకులు ప్రమీలాదేవి, వెంకట్ రెడ్డి, జ్యోతి, కిరణ్మయి, ప్రసన్న, రేణుక, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా అక్రమ షెడ్ నిర్మాణం. మున్సిపల్ ఆదాయానికి భారీ గండి కొడుతున్న అక్రమ నిర్మాణాలు.

ప్రజా గొంతుక/ మేడిపల్లి 20 మార్చి 2025

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ చెంగిచెర్ల ప్రధాన రహదారి పక్కనే బౌద్ధ నగర్ భారీ షెడ్ నిర్మాణం జరుగుతుంది .అనుమతులు ఉండవని తెలిసి కూడా యదేచ్ఛగా అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతున్న కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది అటువైపు కూడా కన్నెత్తి చూడడం లేదు. పనులు ఆపడానికి కూడా సాహసం చేయలేకపోతున్నారు.పాలకవర్గం అయిపోయాక కూడా కమిషనర్ ,టౌన్ ప్లానింగ్ అధికారులు వారి సిబ్బంది పనిచేయకపోతే అది దేనికి దారి తీస్తుందో ప్రజలే అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో వెంటనే చర్యలు చేపట్టకపోతే పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామంటున్న స్థానికులు..



# అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని మృత్యుంజయ హోమం

శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ బీరం మాధవ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని మృత్యుంజయ హోమం కార్యక్రమం శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ బీరం మాధవ రెడ్డి,పాలక మండలి సభ్యులు, ఆధ్వర్యంలో ఉమామహేశ్వర క్షేత్రంలో వేద పండితుల మధ్య శాస్త్రక్తంగా మృత్యుంజయ హోమం , కుంకుమార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి త్వరగా రావాలని అచ్చంపేట నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు దేవుడి దయ వలన,సంపూర్ణఆయాఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని ఆ ఉమామహేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్,అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలు నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,వివిధ విభాగాల చైర్మన్లు అభిమానులు అందరు కూడా మృత్యుంజయ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగండి విజయం మీ సొంతం అవుతుంది.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 20, కొండమల్లేపల్లి.

చింతపల్లి మండలం పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలుకంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డినల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసిఆత్మ విశ్వాసంతో ముందుకు సాగండి విజయం మీ సొంతం అవుతుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.రేపటి నుండి మొదలైతున్న 10 వ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమైన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.మీ విద్యా ప్రయాణంలో 10 వ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని అన్నారు.కృషి,పట్టుదల,సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించగలమని అన్నారు.ప్రశాంతంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని ఆమె అన్నారు.

# 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు... రాజేశ్వర్ (రాజు)

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా... పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు... శుభాకాంక్షలు తెలియజేసిన రాజేశ్వర్, నేటి నుండి అనగా. శుక్రవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులు భయభ్రాంతులకు చెందకుండా మీ యొక్క ప్రతిభను ప్రతి ఒక్క పరీక్షలోనూ కనబరచాలని మీ ధైర్యంతో ముందుకు సాగాలని కోరుకుంటూ... ఇట్లు రాజేశ్వర్ (రాజు)

# మానేరు బ్రిడ్జ్ నిర్మాణానికి అధికారులతో కలిసి పరిశీలించిన..- ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో రూపు నారాయణపేట , విలాసాగర్ మధ్య మానేరు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణానికి అధికారులతో కలిసి గురువారం స్థల పరిశీలన నిర్వహించి భూ సర్వే త్వరగా చేసి బ్రిడ్జి పనులు ప్రారంభించేలా అధికారులు త్వరగా సర్వే పనులు పూర్తిచేయాలని, ఆదేశించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, భూ సర్వే నిర్వహించి త్వరలోనే బ్రిడ్జి పనులకు టెండర్ పిలిచి శంకుస్థాపన చేసుకుందామని అన్నారు, కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు సర్వేర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రంజక బడ్జెట్

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా రంజక బడ్జెట్ రూపొందించారని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ ప్రశంసించారు.అన్ని కులాల సంక్షేమమే పరమావధిగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు.రైతన్నలు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్ కేటాయింపులు హర్షించదగ్గ విషయం అన్నారు.సబండ వర్గాలకు అనుకూలంగా ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మంత్రివర్గ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కలకోట్ల యాకూబ్ తెలిపారు.



# జనహృదయనేత ఈటెల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

హుజురాబాద్ ప్రజల గుండె చప్పుడు...మల్కాజ్‌గిరి ప్రజల మనస్సులో స్థానం పొందిన ప్రజా నాయకుడు... తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్రతో ముందుకు సాగిన పోరాట యోధుడు...పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా శామీర్ పెట్ లోని నివాసంలో నిర్వహించినటువంటి జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ఈటల రాజేందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర్రే మల్లేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, కందుకూరు మండల బిజెపి నాయకులు వెంకటేష్ ముదిరాజ్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసానికి అంగవైకల్యం అడ్డురాదు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

విల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



ప్రయాస్ ఇండియా చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి కప్పును బహూకరించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మవిశ్వాసానికి అంగవైకల్యం అడ్డు రాదని సాధించాలనే పట్టుదల ఉంటే ఎంతటి వారైనా పటా పంచలు అయిపోతారని సబిత ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ నుసవరించాలి

యంసిపిఐ ( యు) వ్యవస్థాపక నేత అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయాలియంసిపిఐ ( యు) రాష్ట్ర స్థాయి తరగతుల్లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు ప్రజా గొంతుక న్యూస్,(మార్చి20) సూర్యాపేట:




తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ను సవరించాలని సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గోదగో నీ రవి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రం లోని పద్మశాలి భవన్ లో జరుగుతున్న యంసిపిఐ(యు) రాష్ట్ర స్థాయి క్లాసులు కామ్రేడ్ యస్ కే నజీర్ అధ్యక్షతన రెండో రోజు ఘనంగా ముగి సాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 19 న అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో అనేక అసమానతలు ఉన్నాయి అని తెలిపారు.ప్రధానంగా జనాభా లో 56'/, ఉన్న బిసి లకు కేవలం 11 వేల కోట్ల రూపాయలు కెటాయించటం ఏ మేరకు శాస్త్రీయం అని దీన్ని సవరించాలన్నారు.ఆరు గ్యారంటీ ల అమలు కు నిధులు అవసరం అయితే కార్పోరేట్ శక్తులపై ట్యాక్సీ లు విధించాలని డిమాండ్ చేశారు. మే 12, 2025 నుండి మే 12 ,2026 వరకు సూర్యాపేట జిల్లా ఏపూరు ముద్దు బిడ్డ యంసిపిఐయు వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. మే 12 న వరంగల్ జిల్లా లో కామ్రేడ్ ఓంకార్ స్మారక స్థూపం ఉన్న మచ్చా పూర్ వద్ద పెద్ద ఎత్తున శతజయంతి ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు అన్ని వామపక్ష, సామాజిక, ప్రజాస్వామిక శక్తులను, పార్టీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి. హంసా రెడ్డి,మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, జిల్లా నాయకులు ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫణిగిరి బౌద్ధ క్షేత్ర చిత్రకళా ప్రదర్శన అపూర్వం

చిత్రకారుడి ఊహలకు ప్రతిరూపమే చిత్రకళ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



చిత్రకారుడి మదిలో మెదిలే ఊహలకు ప్రాణం పోస్తే కాన్వాస్ పై అది చిత్రకళ అవుతుందని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫనిగిరి బౌద్ధ క్షేత్రం గురించి ప్రత్యేక ఆర్ట్ ప్రదర్శన ద్వారా ప్రపంచానికి తెలియజెప్పడం అపూర్వమని,తెలియని విషయాలను మన కండ్లకు కనిపించేటట్టుగా ప్రత్యక్షంగా చూపించిదే ఆర్ట్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మున్సిపల్ ఆఫీసు రోడ్ రాజు ఫ్లెక్స్ పక్కన సూర్యాపేటకు చెందిన అంతర్జాతీయ చిత్రకారుడు శిరం శెట్టి ఆనంద్ ఫణిగిరి బుద్దిస్ట్ సైట్ గురించి వేసిన చిత్రాల ప్రదర్శన ప్రారంభించడంతోపాటు ఫణిగిరి బుద్ధిష్ట సైట్ పుస్తక ఆవిష్కరణ డాక్టర్ రామ్మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. చిత్రకళ ప్రదర్శన, పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఆర్టిస్టులను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ప్రముఖ ఆర్టిస్ట్ శిరంశెట్టి ఆనంద్ శ్రమ ఎంతో కొనియాడ తగిన విషయమన్నారు. ఒకప్పుడు బుద్ధుడు ఏ విధంగా జీవించాడనే విషయం తో పాటు ఏ విధంగా ప్రజలకు బోధనలు అందించాడని అనే నాటి సంగతులన్నీ కండ్లకు కట్టినట్టుగా ఆర్ట్ ద్వారా చూపించడం ప్రశంసనీయమన్నారు. బుద్ధుని విలువలను తెలపడానికి ప్రోగ్రాం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, 64 కళల్లో ఇది తొమ్మిదో కళ అని అన్నారు. అప్పుడు కళలను రాజులు కాపాడే వారని, ఇప్పుడు రాజులు లేరు, రాజ్యాలు లేవు అని, ఈ కళలను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సీనియర్ సంపాదకులు, సామాజికవేత్త దేగల జనార్ధన్ మాట్లాడుతూ ఆధునిక జీవితంలో కళాకారులకు, కళలకు ప్రాధాన్యత తగ్గిపోవడం విచారకరమని, మనిషిని మనిషిగా చూసే మానవతా సమాజం కోసం అందరం కృషి చేయాలని కోరారు. ఒక చిన్న కార్టూన్ పాలకులను ప్రభావితం చేసేదని, మనిషిని మనిషిగా చూసే మానవీయ అభివృద్ధి కావాలని, కంప్యూటర్ సాంకేతికతనే కాదు కుంచె ద్వారా కళాకారుడు బతకాలని, కేవలం వైజ్ఞానిక శాస్త్రాలే కాదు సామాజిక శాస్త్రాల ప్రాధాన్యత ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ ప్రపంచానికి మానవత్వపు దారి చూపిన బుద్ధుని తత్వం చిత్రాల ద్వారా ప్రపంచ స్థాయికి తెలియచెప్పేలా నిరంతర శ్రమకు ఓర్చి, పట్టు వదలని విక్రమార్కుడిలా తన జన్మభూమి సూర్యాపేట పేరును ప్రపంచ స్థాయిలో చాటిన సీనియర్ చిత్రకారుడు శిరంశెట్టి ఆనంద్ జీవిత ఆశయాన్ని సాధించిన ధన్యజీవి అన్నారు. ప్రముఖ కవి మహమ్మద్ అమిద్ ఖాన్, బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు నీలా శ్రీను, కార్టూనిస్ట్ పల్లె మణి బాబు, మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, వీరు నాయుడు,ఆర్టిస్టులు పవన్, బి కే రాజు, శ్రీను, వాస కృష్ణ తదితరులు పాల్గొన్నారు. జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు తన గాన మాధుర్యంతో అలరించారు.

# వాసవిక్లబ్ఆధ్వర్యంలోసేవాకార్యక్రమాలు.

వాసవి క్లబ్ వారిచే వాటర్ ట్యాంక్ వితరణ. ఉచిత మధుమేహం రక్త పరీక్షలు. పేద విద్యార్థులకు బట్టల పంపిణీ.జై హనుమాన్ బ్రిక్స్ వారు సిమెంట్ గద్దె నిర్మాణం.ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సప్త వర్ణాల లో భాగంగా గురువారం రోజున పలు కార్యక్రమాలు స్థానిక గాంధీ చౌక్ దగ్గర అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ లో(జడల శ్రీనివాస్) వారి సహకారంతో ఉచిత మధుమేహ వైద్య శిబిరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది.అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు అధికారిక పర్యటన సప్త వర్ణాల లో భాగంగా జమ్మికుంట ఫ్లై ఓవర్ దగ్గర నుండి కొత్తపల్లి స్కూల్ వరకు బైక్ ర్యాలీతో వెళ్లి వాసవి క్లబ్ దాతలు స్వర్గీయ మద్ది రాజశేఖరం జ్ఞాపకార్థం వారి కుమారులు మద్ది రవికుమార్, మద్ది శివప్రసాద్ సహకారంతో 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ కొత్తపల్లి లో గల జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ చే వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదేవిధంగా నలుగురు పేద విద్యార్థులకు బట్టల పంపిణీ చేయడం జరిగింది.జమ్మికుంట విద్యార్థుల్లో విద్యావిలువలు పెంపొందించి, మంచి పౌరులుగా దేశానికి అందించడానికి వాసవి క్లబ్ కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, స్టడీ మెటీరియల్స్ అందించడం మొదలగు కార్యక్రమాలు చేపట్టడంలో వాసవి క్లబ్ ముందుంటుందని వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. వాసవి క్లబ్ జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు చేపడుతుందని వాసవి క్లబ్ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ తెలిపినారు.జై హనుమాన్ బ్రిక్స్ అధిపతి పొనగంటి మధు నీటి టాంక్ కొరకు సిమెంట్ గద్దె నిర్మాణానికి సహకరించినారు. పాఠశాల ఉపాధ్యాయులు వాసవిక్లబ్ నిర్వాహకులకు, వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమములో వారు పాల్గొని మాట్లాడినారు.ఈ కార్యక్రమములో రీజనల్ ఇన్చార్జ్ పవిత్రం శ్రీనివాస్, ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్, జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ , ప్రధాన కార్యదర్శి జి. వి సతీష్, కోశాధికారి రేణుకుంట రాజు, ఉపాధ్యాయులు వి.రాజేందర్, బి.ఐలయ్య, ఆర్.స్వామి, మర్రి అవినాష్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# ఇష్టపడి చదివితే....ఉత్తమ ఫలితాలు వస్తాయి

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేడు అనగా శుక్రవారం రోజు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా... పదవ తరగతి పరీక్షలో రాస్తున్నటువంటి విద్యార్థి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... పరీక్ష కేంద్రంలో భయభ్రాంతులకు చెందకుండా. మనోధైర్యం తోటి పరీక్షలో కష్టపడకుండా ఇష్టంతో రాయాలని తెలియజేశారు. అలాగే రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరిగే. పరీక్ష కేంద్రాలలో మీకు సంబంధిత సౌకర్యాలు లేనియెడల వెంటనే అక్కడ ఉన్న అధికారులకు సమాచారం చేరవేయాలి ఎలాంటి సమస్య ఉన్న మీకు అందుబాటులో ఉన్న ఉన్నత అధికారులు పోలీస్ సిబ్బంది కావచ్చు.. మీడియా ప్రతినిధులు కావచ్చు మీకు సమస్యలు ఉన్నప్పుడు వాళ్ళని సంప్రదించినట్లయితే వెంటనే మీకు సహకారం అందజేసే ప్రయత్నం తప్పకుండా అధికారులు చర్యలు తీసుకుంటారు కాబట్టి మరొక్కసారి పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి విద్యార్థులు అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మీ చిక్కిరి శ్రీకాంత్

# తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ హెచ్చరిక..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




మార్చి 21, 22 , ఉత్తర తెలంగాణ రాష్ట్రం లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల, కుమురంభీమ్ అసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వడగండ్ల వాన, ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురు గాలులతో (గంటకి 30 నుండి 40 కిలోమీటర్ల కన్నా ఎక్కువ వేగంతో) కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని సహ పరిశోధన సంచాలకులు,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాస జగిత్యాల పేర్కొన్నారు.వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలుకావున రైతులు ఇప్పటికే కోసి ఎండబెట్టుకుంటున్నటువంటి పంట (మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, వేరుశనగ) ఉత్పత్తులపై టార్పలిన్ కవర్లను కప్పుకోవాలని మనవి. వరి, నువ్వులు, మామిడి, ఇతర సాగు చేస్తున్న పంటలలో ఎటువంటి రసాయన మందుల పిచికారిని చేయకుండా రెండు నుండి మూడు రోజుల వరకు వాయిదా వేసుకోవాలి. వాతావరణ కేంద్రం హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య'.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

ప్రజా గొంతుక న్యూస్/ కాల్వ శ్రీరాంపూర్




ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, ఉచిత విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పిల్లల స్వయం అభ్యసన కేంద్రం) లో గురువారం భోజన విరామ సమయంలో ఒకటో తరగతి విద్యార్థి రిషి కీర్తన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఈర్ల సమ్మయ్య పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి రిషి కీర్తన్ కు స్వీట్లు తినిపించి, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించి ఆశీర్వదించారు. పాఠశాల పిల్లలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు కృత్యాధార, కాన్సెప్ట్ బేస్డ్ విద్యను అందిస్తున్నామన్నారు. క్షేత్ర పరిశీలనలు, ప్రయోగాలు చేయిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును వృధా చేసుకోకుండా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యా సౌకర్యాలను పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, టీచర్లు అమృత సురేష్ కుమార్, కొనుకటి శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైంది .... పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం 20 మార్చి 2025ప్రజా గొంతుక ప్రతినిధి



ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ మీర్పేట్ %నదీ% కాలనీ లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మకు మహేష్ గౌడ్ డిసిసి అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు ఎలిమెంటరీ సర్కిల్లో సంబరాలు నిర్వహించి స్వీట్లు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగ విద్యరంగాలలో 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ,హెచ్ బి కాలనీ మీర్పేట్ డివిజన్ అధ్యక్షుడు పోలే పాక అంజయ్య గారు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొంగోని ఉమేష్ గౌడ్ గారు ,నెమలి అనిల్ ,దంతురి రాజు , %గా+% సుదర్శన్, ,%గా ఎ% కిట్టు , శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్, ఉదయ్ కిరణ్ ,పర్వతాలు, కోయగూర బాలరాజ్ ,మక్తల బాలరాజ్ ,జెమిలా బేగం, రోజా జ్యోతి,జోష్ ,విక్టర్ , ఫాసుదిన్ , వర్మ , మహేష్, నాయక్, సురేష్ గౌడ్, నవీన్, జెమిని, శ్రీకాంత్ గుప్తా, సమ్మయ్య, వేణు, నిక్కీ, రమేష్, మల్లేష్, లాజూర్, అనిల్ గుప్తా, మహేందర్ , హర్ష రెడ్డి, శ్రవణ్ గౌడ్, నరేందర్,సంపత్, సాయి తేజ,కోరుకుప్పల సురేష్ , నరేందర్, రాజు, టిల్లు,శైలజ, సోనీ, జానీ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, %చీూఖ×% మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులకు శ్రీకారం..

– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు (చందపల్లి) లో టి యు ఎఫ్ ఐ డి సి, ప్యాకేజి నెంబర్ – 7 ద్వారా ?35,60,000/– రూపాయల నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డును మున్సిపల్ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈసందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది అని ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకున్నటువంటి రోడ్డు గత వర్షాకాలంలో 15వ వార్డు ప్రజలు,స్కూల్ పిల్లలు, హాస్పిటల్ వెళ్లే వారు నడవాలంటే నడవలేని పరిస్థితి ఉండే అని టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వార 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడం జరిగిందని అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోవడం జరిగింది అని దానికి లింక్ అయి ఉన్నటువంటి 500 మీటర్ల సీసీ రోడ్ అయిన బిటి రోడ్ అయిన సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుందని చందపల్లిలో దరిదాపు మంచినీటి సరఫరా 90% పూర్తి చేయడం జరిగింది అని ఇంకా 10% సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలతో మురికి కాలువలు సీసీ రోడ్లు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని ఇంకా 20 కోట్ల రూపాయల పనులు పురోగతి లో ఉన్నాయని అవి కాకుండా 15 కోట్ల రూపాయల పనులను అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ ఉన్నటువంటి పనులను అన్ని వార్డుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తాజా మాజీ కౌన్సిలర్ నేతెట్ల స్వరూప కొమురయ్య, వెంకటేష్, శ్రీనివాస్, నూగిల్ల మల్లయ్య, సంపత్, శ్రీను, శంకరయ్య మరియు ,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మాజీ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం

3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ జిల్లా స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం దళితుల-అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పనిచేస్తుంది అని 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్,భూ సంస్కరణల చట్టం,భూ సీలింగ్ చట్టం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989.మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత మరియు కమిట్మెంట్లోనే నిన్నటి రోజున ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు-2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక /మల్యాల




నూతన ఆర్టీసీ బస్సు ప్రారంబించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మనాల, తక్కళ్ళపల్లి గ్రామాల ప్రజల మహిళలు స్వాగతం పలికారు.ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రజల కలను సాకారం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి రెండు గ్రామాల ప్రజలు మహిళా సంఘాల సభ్యులు,నాయకులు డప్పు చప్పులతో ఘన స్వగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. మానాల నుంచి తక్కలపల్లి వరకు ఇద్దరు నాయకులు రెండు గ్రామాల ప్రయాణికుల తోటి కలిసి ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి ,బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు తొట్ల చంద్రశేఖర్ ,ముత్యాల రామలింగారెడ్డి ,ఆర్టీసీ డిఎం, మ్యాక లక్ష్మణ్ ,నరసింహారెడ్డి, ముప్పారపు సాగర్, కొల కాని మారుతి, నాగులపేట సంజీవ్, మరి లక్ష్మణ్ ,బండి రవి ,బి ఎన్ రమణ ,స్వామి రెడ్డి, సుల్తాన్, సుదర్శన్ ,మరాటి లక్ష్మీనారాయణ, మల్లయ్య ,శంకర్ గౌడ్ ,మరాటి బుచ్చిరెడ్డి ,గంగారెడ్డి, దిండు ప్రవీణ్ ,నక్క అనిల్ ,హరినాథ్ ,కొండపత్తిని అనిల్ ,కట్కం వినయ్ శ్రావణ్ నిరంజన్ రెడ్డి దూడం రామాంజనేయులు ,మల్లేశం, కిషన్ రెడ్డి ముద్దం శ్రీనివాస్, కొత్తపల్లి బాబు ,అరుణ్, మరియు అధికారులు తాసిల్దార్ ఎంపీడీవో ఏఈలు తదితరులు పాల్గొన్నారు,

# రాజీవ్ యువ వికాస పథకం యువతకు ఎంత తోడ్పాటు

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాగొంతుక,చౌడాపూర్:



నిరుద్యోగులను ఆర్థికంగా స్వయంకృషితో ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినందుకు నిరుద్యోగుల తరఫున చౌడాపూర్ మండల యూత్ కాంగ్రెస్ పక్షాన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని కలిసి సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,ఉమ్మడి కుల్క చర్ల ఏఎంసి చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము,మండల సీనియర్ నాయకులు అంజు నాయక్,రాజేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ జాటోత్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో

పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, కంపాక్స్ లు పంపిణి ముఖ్య అతిథిగా మునగాల ఎస్ ఐ బి. ప్రవీణ్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



స్థానిక మునగాల మండల కేంద్రం లోని ట్రినిటి ఇంగ్లిష్ మీడియాం హై స్కూల్ విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, కంపాక్స్ భాక్స్ లు చార్లేట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జాటోతు డేవిడ్ రాజు, జనరల్ సెక్రటరీ జాటోతు శేఖర్ ల ద్వారా అందించగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా మునగాల సబ్ – ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పేన్నులు ,జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువ గా వాడటం ద్వారా సైబర్ నేరాలకు గురి కావాల్సి వస్తుందని,పదవ తరగతి వరకు ఫోన్లు అతిగా వాడకుండా అవసరము మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఏ.ఎ.స్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డయాల్ నెం. 100 మరియు సైబర్ నెం 1930 నెంబర్లను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకొని అవసరమున్న మేరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చార్లేట్ చారిటబుల్ పౌడేషన్ అధ్యక్షులు డేవిడ్ రాజు మాట్లాడుతూ సెల్ పోన్ కంటే పుస్తకము భవిషత్ ను తీర్చి దిద్దుతుందని, మీరు బాగా పరీక్షలు రాసి ఉన్నతమైన మార్కులు సంపాదించి తల్లి తండ్రులకు, స్కూల్ కు మంచి పేరు తేవాలని, మీ భౌవిషత్ కు పదవ తరగతి మార్కులు చాలా ఉపయోగ పడతాయాన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్. ఎన్. హెచ్. ఆర్. ఎఫ్) మీడియా కన్వీనర్ దుర్గం ప్రభాకర్, పాఠశాల అధినేత శ్రీమతి జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు ఉపాధ్యాయ బృందం, ఏర్పుల క్రిస్టోఫర్, జిల్లపెల్లి సైదులు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ప్రభుత్వంఅంటేనేమార్పు

మార్పు అంటేనే కాంగ్రెస్ పార్టీప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా సంబరాలు జరుపుకుంటున్న సమయం ఇది...35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగి నాగేందర్

ప్రజా గొంతుక /వరంగల్ /ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు బీసీ,ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సంజరాలు జరుపుకుంటున్న సమయం ఇది.వరంగల్ తూర్పు 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగీ నాగేందర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ చే అన్నారు.అదేవిధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈరోజు బీసీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదని తెలియజేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వరంగల్ తూర్పు మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.

# కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 20 (ప్రజాగొంతుక): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ, శాసనమండలిలో ఆమోదం,బీసీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన వేళా,హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించిన సందర్భంగా గురువారం పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి దిశనిర్దేశంలో,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు హాఫీజ్ పెట్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు .బట్టి విక్రమార్క,దుద్దిల శ్రీధర్ బాబు .దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్ గడ్డం ప్రసాద్,ఎమ్మెల్సీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,నగర మేయర్ ,గద్వాల్ విజయలక్ష్మి చిత్రపటాలకు నియోజకవర్గ నాయలులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ నాయకులు మాట్లాడుతూ బీసీలు/ఎస్సీల/మైనారిటీలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా లబ్ధి పొందాలని.ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని,సీఎం రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని,ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని,బీసీ కులగణన/ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,పూజారి,కనకమామిడి నరేందర్ గౌడ్,సయ్యద్ సత్తార్ హుస్సేన్,సుదర్శన్,సయ్యద్ తహెర్ హుస్సేన్,జమీర్,శేరిలింగంపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,రవి,జంగయ్య,బాజి,జోషేప్,రవి,సంజు,కమోజీ,కనకారెడ్డి,జలీల్,సురేందర్ గౌడ్, కె.వెంకటేష్,మల్లేష్,పాషా,మౌలానా,దాసు,శంకర్,యూనిస్,ప్రభు గౌడ్,ప్రవీణ్,వెంకటేష్ ముదిరాజ్,దిలీప్,తిరుపతయ్య,ముజీబ్,నవీన్ యాదవ్,యాదగిరి,మహిళలు శిరీష,శ్రావణి,ఆశ, నవమి,అమరావతి, రామలక్ష్మక్,మహాలక్ష్మి,రమాదేవి,అన్నపూర్ణ,చంద్రకళ,పర్వీన్,కృష్ణ వేణి,రేణుక,రాధ,పుష్పాలత,పల్లవి,రాములమ్మ,బుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 20 (ప్రజాగొంతుక):



హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయింపులు నిదర్శనం. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఉచిత తాగునీటి పథకానికి రూ.300 కోట్లు.మెట్రోకు ఊతం.. రూ.1,100 కోట్లు.మూసీ సుందరీకరణకు రూ.1500 కోట్లు.ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉస్మానియా నిర్మాణానికి రూ.2,700 కోట్లు.నిమ్స్ ఆస్పత్రి అభివృద్ధికి రూ.27కోట్లు. ఏఎంఎన్‌జే అభివృద్ధి పనులకు రూ.64 కోట్లు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో వచ్చే రోగుల సహాయకులకు భోజనం కోసం మరో రూ.40 కోట్లు.2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి .భట్టి విక్రమార్క శాసనసభలో మొత్తం రూ.3,04,965 కోట్ల,తో బడ్జెట్‌ను రూపొందించి,భాగ్యనగరానికి భారీగా కేటాయింపులు చేసినందుకు గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి ,మంత్రులు .బట్టి విక్రమార్క ,.దుద్దిల శ్రీధర్ బాబు ,దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్ ,శ్రీ.గడ్డం ప్రసాద్ , ఎమ్మెల్సీ.బొమ్మ మహేష్ కుమార్ ,నగర మేయర్ శ్రీమతి.గద్వాల్ విజయలక్ష్మి చిత్ర పటాలకు నియోజకవర్గ నాయలులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాజధాని నగరం హైదరాబాద్ కు నిధుల వరద కేటాయించడం చాలా హర్షించదగ్గ విషయమని,హైదరాబాద్ రైజింగ్ పేరిట ఇక్కడ ప్రపంచస్థాయి ప్రమాణాలు కల్పించాలని భావిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అదే స్థాయిలో నిధులు కేటాయించిందని తెలిపారు. గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధిలో కీలకమైన జీహెచ్ఎంసీపై సర్కారు ప్రత్యేక దృష్టి పెట్టి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించడం చాలా సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మహిపల్ యాదవ్,జీవి రెడ్డి,రాజు,హున్య నాయక్,ప్రసాద్ తన్నీరు,డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,బ్రహ్మయ్య యాదవ్,కిట్టు,వెంకట్ రెడ్డి,శ్యామలేట్ కృష్ణ,ప్రభు,సత్తిరెడ్డి,బాబ్జి,శ్యామ్,లోకేష్, కేశవులు, రాంబాబు,రందస్,బసవరాజ్,కృష్ణ ముదిరాజ్,హుస్సేన్,మైనారిటీ నాయకులు మునఫ్ ఖాన్,ముక్తార్,ఇస్మాయిల్,హనీఫ్,ప్రేమ యాదవ్,సురేష్,కోటేశ్,స్వామి,చందు,శ్రీను నాయక్,ప్రేమ,రఘు,సంజయ్,ధనరాజ్,సర్దార్ మహిళలు అనిత, మంజుల, సీతమ్మ, సావిత్రి, రమ్య,నళిని, తదితరులు పాల్గొన్నారు.



# బోరు విషయంలో గొడవ కత్తులు, గొడ్డలతో దాడి

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చి 20:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉదయం అందాజ రెండు గంటల సమయంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య మరియు అతని తమ్ముడు బిక్షపతికి బోరు వేసుకునే విషయంలో ముందు రోజు అనగా సోమవారం రాత్రి గొడవ జరిగి బాలయ్య బోరు వేసుకోకుండా దారి యందు నీళ్లు పెట్టినాడని దానిపై ఇరువురికై గొడవ జరిగి ఎవరి ఇంటికి వారు వెళ్ళినారు కానీ బిక్షపతి తన ఇద్దరు కొడుకులైన ప్రసాద్ మరియు రాజులను రాత్రి అందాజా రెండు గంటల సమయంలో పిలిపించు కొని వీరు ముగ్గురు కలిసి బాలయ్య ఇంట్లోకి అక్రమంగా చొరబడి ఇటుక పేల్లలు మరియు ఇనుపరాడులతో విచక్షణారహితంగా బాలయ్య మరియు తన భార్య మరియు తన ఇద్దరు కొడుకులు,కోడలు తలపై మరియు కాళు చేతులపై కొట్టి చంపడానికి ప్రయత్నించినారని దరఖాస్తు ఇవ్వగా దానిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులైన బిక్షపతి మరియు అతని కుమారులు ప్రసాద్ రాజులను అరెస్టు చేసి మెదక్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపించడం జరిగింది.

# మానవసేవే అల్లా సేవ

షేక్ సత్తార్ సాహెబ్
ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 20)





గురువారం మా కేర్ మరియు కన్సర్న్ సేవా సంస్థ సహాయ కార్యక్రమాల్లో భాగంగా అల్లాహుతాలా కల్పించిన అవకాశంతో మా చిన్న పాప డాక్టరు షేక్ సబిహ షాహీన్, అల్లుడు షరీఫ్ ఆర్థిక సహాయంతో మెదక్ జిల్లా, పాపన్నపేట గ్రామం మరియు మండలం నిరుపేద ముస్లిం మహిళకు రంజాన్ సహస్యాధం ఐదు చీరలు, కుడతా పైజామా బట్టలు మరియు1 రొండు వేళ రూపాయలు నగదు జనాభా దూదేకుల సద్దాం జిల్లా నూర్ బాష్/ దూదేకుల సంఘం కన్వీనర్ మరియు యాదుల్ పాషా ద్వారా పంపించడం జరిగినది మరియు హైదరాబ్ చింతల్ బస్తీకి చెందిన నిరుపేద వహీద్ పాషా కుటుంబానికి కూడా రంజాన్ సహాయర్థంగా చీరెలు, కూడటా పైజామా బట్టలు ఇవ్వడం జరిగినది.

# కార్పొరేషన్‌గా కొత్తగూడెం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ ప్రభుత్వం కొత్తగూడెం ని కార్పొరేషన్ ఏర్పాటు కి మంగళవారం అసెంబ్లీలో ఆమోదానికి తీర్మానం చేసింది. కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలం లోని ఏడు పంచాయతీలు టూ ఇంక్లైన్, కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మలగూడెం, సుజాతనగర్ లని కలిపి కార్పొరేషన్ ఏర్పాటు కానుంధి.తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం అనంతరం నూతన కార్పొరేషన్ ఏర్పాటు కానుంది .మరో నాలుగు రోజులలో గెజిట్ విడుదల కానుంది.కొత్తగూడెం మున్సిపాలిటీలో 97,337 మంది జనాభా, పాల్వంచ మున్సిపాలిటీలో 89,721 మంది జనాభా, సుజాతనగర్ ఏడు పంచాయతీలు 11,124 మంది జనాభా తో కలిపి మొత్తం 1,98,182 మంది జనాభా నూతన కొత్తగూడెం కార్పొరేషన్ లో ఉన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ వైశాల్యం 40.87 చదరపు కిలోమీటర్లు, కొత్తగూడెం మున్సిపాలిటీ వైశాల్యం 15.87 చదరపు కిలోమీటర్లు,సుజాతనగర్ లోని ఏడు పంచాయతీ లు 28.48 చదరపు కిలోమీటర్లు తో కలిపి మొత్తం 85.22 చదరపు కిలోమీటర్లతో నూతనంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు కానుంది.కొత్తగూడెం కార్పొరేషన్ గా ఏర్పాటుకు మార్గం సుగమం అవడంతో,అభివృద్ధిలోదూసుకుపోనుంది.కొత్తగూడెం,పాల్వంచ, సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉన్నదని రియల్ ఎస్టేట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకపక్క కార్పొరేషన్,మరోపక్క విమానాశ్రయం ఏర్పాటుకు సైతం రంగం సిద్ధం కావడంతో వ్యాపారాలు పుంజుకొనున్నట్లు వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీ జిల్లా భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీ,సుజాతనగర్ లోని ఏడు పంచాయతీ లు 28.48 చదరపు కిలోమీటర్లు తో కలిపి మొత్తం 85.22 చదరపు కిలోమీటర్లతో నూతనంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు కానుంది.కొత్తగూడెం కార్పొరేషన్ గా ఏర్పాటుకు మార్గం సుగమం అవడంతో,అభివృద్ధిలోదూసుకుపోనుంది.కొత్తగూడెం,పాల్వంచ, సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉన్నదని రియల్ ఎస్టేట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకపక్క కార్పొరేషన్,మరోపక్క విమానాశ్రయం ఏర్పాటుకు సైతం రంగం సిద్ధం కావడంతో వ్యాపారాలు పుంజుకొనున్నట్లు వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీ జిల్లా భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలం లోని ఏడు పంచాయతీలతో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు కానుండడంతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయి .కార్పొరేషన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పాటు అదనంగా కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా కేటాయించనున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ కార్పొరేషన్ ఏర్పాటు వలన నూతన పరిశ్రమలు,నూతన వ్యాపార స్థాపనకు మార్గం సుగమం కానుంది. మున్సిపాలిటీల కంటే కార్పొరేషన్లకు ఎక్కువ ఆర్థిక వనరులు కలిగి ఉండడం, వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెంది పట్టణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందుతాయి, అదేవిధంగా ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. నూతన ఉద్యోగ కల్పనతో నిరుద్యోగ సమస్య తొలగిపోతాయి. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా నూతన పెట్టుబడులకి, వ్యాపార వర్గాల విస్తరణకు ఎంతగానో దోహదపడుతుంది.కార్పొరేషన్ ఏర్పాటు కోసం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి ఫలించనుంది.జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను నగరపాలక సంస్థగా ఉన్నతీకరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎం రేవంత్ రెడ్డిని పలుమార్లు కోరగా గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కూనంనేని విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించి గతంలోనే కార్పొరేషన్ ప్రకటన చేశారు. మంగళవారం అసెంబ్లీలో అధికారికంగా ఆమోదం కోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లే అని తెలుస్తుంది. దీంతో కొత్తగూడెం,పాల్వంచ, మున్సిపాలిటీ,సుజాతనగర్ మండలాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సంబరాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం జిల్లా కేంద్రాన్ని కార్పొరేషన్ గా ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.కార్పొరేషన్ ఏర్పాటవడాన్ని స్వాగతిస్తున్నాం . జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సరి'కొత్త' కొత్తగూడెంలో రూపాంతరం చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా అధిక మొత్తంలో మంజూరు అయ్యే అవకాశాలు ఉండటంతో, కొత్తగూడెం అభివృద్ధిలో రాకెట్ వేగంతో దూసుకు పోతుంది.

# 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి నరేంద్ర చారి తెలిపారు జడ్పీహెచ్ఎస్ సుల్తాన్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ ధూళికట్ట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల నుండి 38 మంది బాలురు 31 మంది బాలికలు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించే పరీక్షలకు గంట ముందు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలన్నారు ఐదు నిమిషాల తర్వాత హాజరైన విద్యార్థులను పరీక్షలకు అనుమతి ఉండదని తెలిపారు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ గా రమేష్ డివో గా శ్రీనివాస్ రెడ్డిని విద్యాధికారులు నియమించారు

# సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం చరిత్రాత్మకం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల్ల బాబురావు ప్రజా గొంతుక /వరంగల్/ప్రతినిధి(నవీన్):



ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన తెలంగాణ సియం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల బాబురావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు వంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం అసెంబ్లీ లో బీసీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి, ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి, అభివృద్ధి ప్రదాత వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ నియోజకవర్గ కి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ పాలన అంటేనే ఇది ప్రజాపాలనని నిరూపించుకుందని అన్నారు. చెప్పిన విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేదవారికి చేరే విధంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేదవాడి ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చబోతుందని తెలియజేశారు. ఇంకా రాసున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి, పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అని తెలియజేశారు.

# ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు : ఎమ్మెల్యే

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 20 (ప్రజాగొంతుక):



మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీకి నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీస్ లను ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు కోరుతున్న విధంగా ఈ రోజు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ,గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరింది అని ఎన్నో ఏండ్ల కోరిక నేటి తో తిరినది అని , గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు ,పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.గోకుల్ ప్లాట్స్ కాలనీ నుండి సికింద్రాబాద్ వరకు ఒక బస్సు సర్వీస్ మెహిదీపట్నం వరకు మరొక బసు సర్వీస్ నడుచునని మొత్తము రెండు బస్సు సర్వీసులు నడుచునని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ అగకూడదని, పేద ,మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు, చిరు వ్యాపారస్థులు నిత్యం ప్రయాణం చేస్తారు అని , బస్సు సర్వీస్ లతో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని %రూాజ% చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు

## మొత్తం 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 20 (ప్రజాగొంతుక): తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు.కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు.

# జ్యోతి అంజమ్మ కు ఘన నివాళులు.....

## పరామర్శించిన మార్కెట్ కమిటి చైర్మన్ శ్వేత వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంకాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జ్యోతి భాస్కర్ తల్లి జ్యోతి అంజమ్మ కరంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ శ్వేత వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించి, జ్యోతి భాస్కర్ ను పరామర్శించారు భాస్కర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అధైర్యపడొద్దని ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకుల జంగిటీ విద్యనాథ్, తాజా మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్,గిద్దేల రమేష్, మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్, కర్ణకార్ రెడ్డి,గుర్రం బాలరాజు, దిడిగే రమేశ్ మరియు కాంగ్రెస్ పార్టి జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా మరియు కాంగ్రెస్ పార్టి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పినింటి కావ్య రెడ్డి మరియు చేర్యాల కాంగ్రెస్ పార్టి పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయ రెడ్డి, రేష్మ మరియు కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధైర్య పడవద్దు..

## రెండు రోజులలో బొమ్మకూరుడ్యాం నుండి తపస్పల్లి డ్యాం కు నీళ్లు విడుదల

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాల చెరువులలో నీళ్లు లేక పంట పొలాలు ఎండుతున్నాయని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి గారికి తెలియజేయడంతో వారు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్ కు నీటిని పంపింగ్ చేస్తున్నారు. బొమ్మకూరు నుండి రెండు రోజులలో తపాస్పల్లి డ్యాంకు పంపింగ్ చేస్తామని నీటిపారుదల శాఖ ఈ ఈ, ఏఈలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ జనగామ అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు మంత్రులతో మాట్లాడి నీటిని తపస్పల్లి డ్యామ్ కు పంపింగ్ చేయాలని కోరారని ,రెండు రోజులలో పంపింగ్ మొదలవుతుందని తెలియజేశారు. ప్రతిపక్షాల మాటలు విని రైతులు ఎవరు ఆ ధైర్య పడవద్దు అని అన్నారు.



# కరెంటు షాక్ తో కాంగ్రెస్ నాయకుడి మాతృమూర్తి మృతి

## పరామర్శించిన నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం:బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జ్యోతి భాస్కర్ తల్లి జ్యోతి అంజమ్మ కరంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి జ్యోతి భాస్కర్ ను పరామర్శించారు. భాస్కర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అధైర్యపదొద్దని ధైర్యాన్ని నింపారు.పరామర్శించిన వారిలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ రెడ్డి,జిల్లా సందీప్,క్రాంతి, జంగిడి సిద్దులు,హరికృష్ణ, కర్రే, నరేష్,అఖిల్ మాల, తదితరరులు పాల్గొన్నారు.



# నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి.

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శాడగొండ కరుణాకర్ రెడ్డి బృందం.

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూర్, బండనాగరం,వి ఎస్ ఆర్ నగర్ మరియు మద్దూరు మండలంలోని బంజారా గ్రామాల రైతుల బృందం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.శాడగొండ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదుల నీటిపారుదల శాఖ ఈ ఈ బి,మంగీలాల్ ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు నీటి విడుదల కాకపోవడంతో ఎండిపోతున్న పంట పొలాలను చూపించి వారి గోడును ఎల్లా పోసుకున్నారు, ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంట చేతికి వచ్చే ముందు ఎండిపోవడం చాలా బాధగా ఉందని లక్షలు పెట్టుబడి పెట్టి ఇప్పుడు,ఈ పంటలు ఎండిపోతే అప్పులతో కుటుంబ పోషణ కష్ట మవుతుందని వెంటనే దేవాదుల నీటిని బొమ్మకూరు నుండి తపస్పల్లికి వెళ్లే 2 పైపు లైన్ లో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఈ ఈ నీటిని విడుదల చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని అధికారులు కూడా అందరం సమన్వయంతో పని చేస్తున్నామని ,కలెక్టర్ పోలీస్ అన్ని శాఖల అధికారులతో కూడా సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని త్వరలో గ్రామాలకిసాగు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇండ్ల చంద్రమౌళి, బండ మల్లయ్య, బండ ఐలయ్య, సిద్ధులు,నిమ్మల కరుణాకర్,జంగిలి స్వామి, ఇండ్ల సిద్దిరములు,చిగుళ్ల ఓజయ్య,గొడుగు బలసిద్దులు,నిమ్మల సాయి,చిక్కుడు బాలయ్య,నిమ్మల భాస్కర్,నిమ్మల బాగయ్య తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి...

## "సీఎం రేవంత్ రెడ్డి, కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం."





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేసినందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి రెడ్డి చిత్రపటాలకు ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పాలభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి నాయకులతో కలిసి పాల్గొని పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొని, అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షణీయమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిల్లు ఆమోదం విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, ఇజ్జగిరి రాములు,ఆముదాల మల్లారెడ్డి. పిన్నింటి నారాయణరెడ్డి ,గిద్దల రమేష్, గణపురం నాగేష్, మల్లవరం అరవింద్ రెడ్డి, సూత్రపు రమేష్, పెనువెల్లి వెంకన్న, కూరాకుల రవి, జంగిటి నరేష్, నల్ల మహేందర్ ,చింతల కర్ణాకర్,బొట్టు సుధాకర్, అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి..

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ

- 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ - నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంతెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు.గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా హైదరాబాద్ నుంచి పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో తప్పనిసరిగా బందోబస్తు ఉండాలని, ఎక్కడ ఎటువంటి లీకేజీ లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ ఉందని తెలిపారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు,విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా సిబ్బంది, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లు పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 10వ పరీక్షలకు 7393 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు. పరీక్షల నిర్వహించే సిబ్బంది, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లకు శిక్షణ అందించామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.